



పంచాయతీల.. దశ మారేనా?



- పంచాయతీ శాఖ మంత్రి పవన్‌పైనే సర్పంచ్‌ల ఆశలు
- జగన్ సర్కార్‌పై పోరాటం చేసి అలసిపోయారు
- కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో నిధులపై చిగురిస్తున్న ఆశలు
- 1172 పంచాయతీలకు రూ.42 కోట్లు విడుదల చేయాలంటున్న సర్పంచ్‌లు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పంచాయతీలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం పనిచేసింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులను కాజేసింది. పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా ముప్పుతిప్పలు పెట్టింది. నిధుల కోసం వివిధ రూపాల్లో సర్పంచ్‌లు పోరాటాలు చేసి అలసిపోయారు. ఉద్యమాలకు ఏ మాత్రం లెక్క చేయకుండా సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాల్లా మార్చేసింది. వైసీపీ ఓటమిలో సర్పంచ్‌లు కీలకపాత్ర పోషించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో పంచాయతీలకు స్వేచ్ఛ వచ్చినట్లయింది. ఐదేళ్ల పంచాయతీలపై జగన్ కక్షగట్టి నిధులు లేకుండా చేశారు. దీంతో పంచాయతీలలో కనీస వసతుల కల్పన కుంటుపడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పంచాయతీలకు నిధుల విడుదలపై ఆశలు చిగురించాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టడంతో ఆయనపైనే నిధుల విషయంతో ఆశలు పెట్టుకున్నారు. మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు విడుదల చేసింది. అప్పటి జగన్ ప్రభుత్వం ఈ నిధులను పంచాయతీల ఖాతాలకు జమ చేయకుండా దారి మళ్లించుకుంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని 1172 పంచాయతీలకు రూ 42 కోట్లు నిధులు ప్రభుత్వం నుంచి విడుదల చేయాలి. వీటి కోసం సర్పంచ్‌లు ఎదురుచూస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను వైసీపీ ప్రభుత్వం కాజేసింది. 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం మార్చిలో విడుదల చేసింది. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాజానాకు జమ చేసుకుంది. కేంద్ర నిధులు మార్చి నెలలో విడుదల చేసినా నేటివరకు ఒక్క రూపాయి కూడా పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయలేదు. నిధుల కోసం పంచాయతీల పాలక వర్గాలు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో కేంద్రం పంచాయతీలకు విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను పంచాయతీ ఖాతాలకు జమ చేస్తుందని పాలక వర్గాలు ఆశిస్తున్నాయి.

పంచాయతీలను వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలకు మళ్ళించుకుంటూ ఆర్థికంగా దెబ్బతీసింది. పల్లెల్లో ప్రగతి పనులను అడ్డుకుంది. 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం విడుదల చేసిన వెనువెంటనే పంచాయతీల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలి. ఈ ప్రక్రియను గత ప్రభుత్వం తుంగలో తొక్కేసింది. ఐదేళ్లు నిధుల్లేక కనీసం పారిశుధ్య పనులను పల్లెల్లో నిర్వహించలేని దుస్థితిని పంచాయతీలు ఎదుర్కొన్నాయి. పంచాయతీలకు నిధులు జమ చేయాలని సర్పంచ్‌ల సంఘాలు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించినా పట్టించుకోకపోగా సర్పంచ్‌లను అణచివేసింది. వారే ఉద్యమించి మిన్నకుంటారే తప్ప వారు చేసేది ఏమి లేదన్న విధంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్ల వ్యవహరించింది. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లోని 1172 పంచాయతీలకు రూ.42 కోట్లకు పైగా పంచాయతీలకు జమచేయాల్సి ఉంది.


గ్రామ స్వరాజ్యం తీసుకొస్తున్నామని ఉదరగొట్టిన జగన్ ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరించారు. పంచాయతీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించివేసింది. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పంచాయతీ అధికారాలకు గండికొట్టింది. ఈ నేపథ్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభ్వుతం పీడీ ఖాతాకు బదిలీ చేసుకుంది. పంచాయతీల సర్పంచ్‌లు ఆందోళనను లక్ష్యపెట్టలేదు. సచివాలయాల నిర్వహణకు అయ్యే ఖర్చును స్థానిక సంస్థల నుంచి ముక్కుపిండి వసూలు చేసింది. ఇంతటితో ఆగక కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధుల విషయంలోనూ దుర్మార్గంగా వ్యవహరించిందని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు.

రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన హక్కుల అమలు నేపథ్యంలో ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను తుంగలో తొక్కింది. మార్చిలో కేంద్రం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల బ్యాంకు ఖాతాలకు జమ చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాకు బదిలీ చేసుకుంది. స్థానిక సంస్థల్లో ప్రజల మౌలిక వసతులకు సంబంధించిన పనులను చేపట్టాలని కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి మార్గదర్శకాలను నిర్దేశించింది. జలవనరులను పెంపొందించే కొనేందుకు చెరువులు, కుంటలు అభివృద్ధి, చెక్‌డ్యాంల నిర్మాణం, ఇంకుడు గుంతలు ఏర్పాటు, తాగునీటి పథకాల అభివృద్ధి, పారిశుధ్యం మెరుగుదల, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యర్థాల నిర్వహణ తదితర పనులకు ప్రాధాన్యం కల్పించాలని సూచించింది. ఇందుకు విరుద్ధంగా ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం లాగేసుకుంది.

సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలు అమల్లోకి తీసుకొచ్చిన వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల అధికారాలను హరించివేసింది. పంచాయతీ సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాల్లా మార్చేసింది. రాజ్యాంగం ప్రకారం పంచాయతీలకు అన్ని హక్కులు కల్పించాలని ఆందోళన చేసిన సర్పంచ్‌లను ఉక్కుపాదంతో అణిచివేసింది. ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా ఓట్లు వేయించి సర్పంచ్‌లు కసి తీర్చుకున్నారు. ఆర్థిక సంఘం నిధులను వెను వెంటనే పంచాయతీల ఖాతాలకు జమ చేయాలని సర్పంచ్‌లు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వ కొలువు దీరడంతో నిధులు విడుదల జరుగుతుందని సర్పంచ్‌లు ఆశిస్తున్నారు. కొత్త ప్రభుత్వం పంచాయతీల ఆర్థిక సంఘం నిధులపై ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

నేడు అమరావతికి చంద్రబాబు

- సీఎం హోదాలో నిర్మాణాల పరిశీలన
- వైసీపీ విధ్వంస ప్రజావేదిక నుంచే పర్యటన ప్రారంభం
- రాజధాని భవనాల స్థితిగతులను పరిశీలించనున్న ముఖ్యమంత్రి
- చంద్రబాబు భరోసా కోసం కోటి ఆశలతో ఎదురు చూస్తున్న రైతులు



గుంటూరు, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అమరావతి రూప శిల్పి చంద్రబాబు తన కలల రాజధానిని వైసీపీ ఐదేళ్ల పాలనలో పాడుబెట్టిన తీరును గురువారం పరిశీలించనున్నారు. అత్యద్భుతంగా అమరావతిని నిర్మించేందుకు నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా నాడు చంద్రబాబు ప్రణాళికలు రూపొందించగా 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ దానిని పాడుపెట్టారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల ముఖ్యమంత్రిగా బాధ్యతలు చంద్రబాబు తన రెండో పర్యటలో భాగంగా రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. రాష్ట్రానికి రెండు కళ్లగా ఉన్న పోలవరం, అమరావతిపై చంద్రబాబు దృష్టి సారించారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో అభివృద్ధికి నోచుకోక, అంధకారంలో మిగిలిపోయిన రాష్ట్ర రాజధాని దుస్థితిని పరిశీలించనున్నారు. జూన్ 12న ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన ఆయన బాధ్యతలు తీసుకునేందుకు ఈ నెల 13న అమరావతిలోని సచివాలయానికి వచ్చారు. అమరావతిలో చంద్రబాబు అడుగుపెట్టినప్పటికీ, ఆ రోజు కేవలం బాధ్యతల స్వీకరణకు మాత్రమే పరిమితమయ్యారు. కాగా గురువారం అధికారిక హోదాలో అమరావతిలో పర్యటించనున్నారు. జూన్ 13న సచివాలయానికి వస్తున్న ఆయనకు అమరావతిలో రైతులు, మహిళల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మంగళ హారతులు ఇస్తూ, పూల వర్షం కురిపిస్తూ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, ఆయనపై తన విశ్వాసాన్ని చాటుకున్నారు. ఈ పరిస్థితుల్లో గురువారం రాజధాని ప్రాంతంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన నష్టాన్ని పరిశీలించి చంద్రబాబు ఎలాంటి హామీ ఇస్తారోనని రైతులు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు అమరావతి పర్యటన అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.



నీటిలో మునిగివున్న పిల్లర్లు

పర్యటన ఇలా..

- ఉండవల్లిలోని ప్రజావేదిక పరిశీలన
- ఉద్దండరాయునిపాలెంలో శంకుస్థాపన ప్రాంతం
- సీడ్ యాక్సిస్ రోడ్డు దుస్థితి
- అధికారుల భవనాలు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాల పరిశీలన
- ఐకానిక్ టవర్స్ నిర్మాణ ప్రాంతం

ప్రజావేదిక సాక్షిగా పర్యటన

ఐదేళ్లుగా ఆగిపోయిన అమరావతి నిర్మాణాన్ని, నిలిచిపోయిన పనులను ఆయన పరిశీలించనున్నారు. గత ప్రభుత్వ విధ్వంసానికి నాందీ ప్రస్థానంగా ఉన్న ఉండవల్లిలోని ప్రజావేదిక నుంచే చంద్రబాబు పర్యటన ప్రారంభమవుతోంది. అక్కడి నుంచి బయలుదేరి 2015 అక్టోబరు 22న ఉద్దండరాయునిపాలెంలో రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని చంద్రబాబు తొలుత సందర్శిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన మ్యూజియంను పరిశీలిస్తారు. ఆ తర్వాత సీడ్ యాక్సిస్ రోడ్డు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల భవనాలు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాలను పరిశీలిస్తారు. ఐకానిక్ టవర్స్ నిర్మాణం కోసం పనులు మొదలు పెట్టిన ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలిస్తారు. వాటితోపాటు అమరావతిలో ఐదేళ్లుగా నిలిచిపోయిన ఇతర ప్రభుత్వ భవన సముదాయాలను చంద్రబాబు పరిశీలిస్తారు.

ఘోరంగా దెబ్బతిన్న ప్రభుత్వ భవనాలు

ఐదేళ్ల వైసీపీ పాలనలో అమరావతి అడవిలా మారిపోయింది. రోడ్లు మొదలు, ప్రభుత్వ భవనాలు, రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ వాణిజ్య, నివాస ప్లాట్లు మొత్తం 20 అడుగుల ఎత్తున చిల్లకంపలతో నిండిపోయాయి. రాజధానిలో ప్రతి ప్రాంతాన్ని, ప్రతి కార్యాలయాన్ని కలుపుతూ సీడ్ యాక్సిస్ రోడ్డుతో పాటు ఉన్న డజన్ల కొద్దీ అంతర్గత రహదారులు ఘోరంగా దెబ్బతినిపోయాయి. రోడ్లు కుంగిపోయి, నెర్రెలు విచ్చి శిథిలమైపోయాయి. పలు ప్రభుత్వ భవనాలు పాకుడుపట్టి శిథిలమైపోయాయి. ఇనుము తుప్పు పట్టి పాడైపోయింది. దొంగల పాలైంది. ఐకానిక్ టవర్స్ కోసం 72 గంటల పాటు వేసిన పునాదులు నీటిపాలయ్యాయి. ఈ నేపథ్యంలో వాటిని అభివృద్ధి చేయడానికి చంద్రబాబు ఎలాంటి మాస్టర్ ప్లాన్ వేస్తారు అనేది సర్వత్రా ఆసక్తిదాయకంగా ఉంది.



రైతుల ఆశలు..

వైసీపీ ప్రభుత్వ పాలనలో రైతులు, మహిళలు నిత్య నరకం అనుభవించారు. అవమానాల పాలయ్యారు. వైసీపీ పాలన పోయి, కూటమి పాలన రావడంతో వారికి ఊరట లభించింది. అయితే గత ప్రభుత్వం తాలూకూ ఇబ్బందులు రైతులను వెంటాడుతూనే ఉన్నాయి. రైతులకు రావాల్సిన కౌలు ఇవ్వడం కోసం, వారికి న్యాయంగా దక్కాల్సిన రిటర్నబుల్ ఇళ్ల స్థలాలు, వాణిజ్య సముదాయాల స్థలాలు తమకు ఇవ్వడానికి సంబంధించి సీఎం చంద్రబాబు ఎలాంటి హామీ ఇవ్వబోతున్నారన్న ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు.

ప్రమాణానికి ముందు నుంచే పనులు పరుగులు

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయక ముందు నుంచే అమరావతిలో పనులు పరుగులు మొదలు పెట్టాయి. జూన్ 4న కూటమి అద్వితీయ విజయాన్ని సొంతం చేసుకోవడం, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఖాయమవడంతో అమరావతిలో పనులు చకచకా ముందుకు సాగాయి. జంగిల్ క్లియరెన్స్ కోసం వందల కొద్దీ ఎక్స్‌కవేటర్లు, ట్రక్కులు రంగంలోకి దిగాయి. విద్యుత్ దీపాల వెలుగులతో సీడ్ యాక్సిస్ రోడ్డు సహా అమరావతి ధగధగలు ప్రపంచాన్ని తాకాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు పర్యటన తమ జీవితాల్లో ఎలాంటి వెలుగులు తేబోతోందోనన్న ఆశతో రైతులు, మహిళలు, రాజధానివాసులు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు.



జగన్ ప్రభుత్వ హయాంలో కూల్చివేసిన ప్రజావేదిక



రాజధాని ప్రాంతంలో దట్టంగా పెరిగిన కంపచెట్లను తొలగిస్తున్న దృశ్యం

కంపచెట్ల మధ్య నిర్మాణ దశలో నిలిచిపోయిన భవన సముదాయం

ఘనంగా పట్టభద్రుల వేడుక

- ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీ 56వ స్నాతకోత్సవం
- 1576 మంది విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు అందజేత

బాపట్లరూరల్, జూన్19: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ వ్యవసాయ స్నాతకోత్సవం బుధవారం బాపట్ల వ్యవసాయ కళాశాలలోని బీవీ నాథ్ ఆడిటోరియంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి అధ్యక్షత వహించిన ఈ సభకు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యఅతిథి డాక్టర్ ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్, డేర్ సెక్రటరి డాక్టర్ హిమాన్షు పాఠక్ హాజరై పట్టభద్రులకు పట్టాలను అందజేశారు. సభకు అధ్యక్షత వహించిన శారదా జయలక్ష్మీదేవి మాట్లాడుతూ శాస్త్రవేత్తల పరిశోధనలు, విస్తరణ సేవలు, విద్యార్థుల ప్రతిభకుగాను ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశంలో 20వ స్థానంలో నిలిచిందన్నారు. ఏఎన్‌జీఆర్ఏయు పీజీ స్కాలర్‌షిప్ అవార్డును అందుకుందన్నారు. ఏఎన్‌జీఆర్ఏయు వ్యవసాయ డ్రోన్ పైలెట్ శిక్షణ సంస్థగా డీజీసీఏ సర్టిఫికెట్ పొందిన మొదటి రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయమన్నారు. ఇప్పటివరకు 20బ్యాచ్‌ల డ్రోన్‌పైలెట్ శిక్షణ పూర్తయింది. 361 డీజీసీఏ అధీకృత వ్యవసాయ డ్రోన్ పైలెట్‌లను తయారు చేయటం జరిగిందని తెలిపారు. డాక్టర్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ రైతు సమాజానికి ఎనలేని సేవలందించిన ఈ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాన్ని సందర్శించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో అభ్యసించిన విద్యార్థులు దేశ, విదేశాలలో కూడా మంచి పేరొందని తెలిపారు. విశ్వవిద్యాలయంలో పనిచేసే బోధన సిబ్బందిని, శాస్త్రవేత్తలను అభినందించారు.



ప్రసంగిస్తున్న ముఖ్యఅతిథి డాక్టర్ ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్, డేర్ సెక్రటరి డాక్టర్ హిమాన్షు పాఠక్

1576మందికి డిగ్రీ పట్టాలు

స్నాతకోత్సవంలో భాగంగా మొత్తం 1576 మంది విద్యార్థు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. వీరిలో 895 ప్రత్యక్షంగా, 681 పరోక్షంగాను అందుకున్నారు. తాము పడ్డ కష్టానికి ఫలితంగా పట్టాలు అందుకోవటంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఏజీ కళాశాల ఆవరణం మొత్తం పట్టాలు అందుకోవటానికి వచ్చిన విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు రావటంతో సందడి వాతావరణం నెలకొని ఉంది.





పట్టభద్రులైన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

పాల వెల్లువకు.. చెక్

- అమూల్ స్కీమ్‌ను ఆపేసిన ప్రభుత్వం
- ప్రభుత్వ ఆదేశాలపై పాడి రైతుల హర్షం



బాపట్ల, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): పాడి రైతుల ప్రయోజనాలను తాకట్టుపెట్టి వైసీపీ ప్రభుత్వం ప్రమోట్ చేసిన అమూల్ పాల వెల్లువ పథకాన్ని కూటమి ప్రభుత్వం ఆపేసింది. జగనన్న పాల వెల్లువ అనే పథకాన్ని ఆ సంస్థ ప్రయోజనాల కోసమే రూపొందించి సహకార డెయిరీలను జగన్ ప్రభుత్వం చావుదెబ్బ కొట్టిందన్న విమర్శలున్నాయి. పాడి రైతుల నుంచి వచ్చిన అభ్యంతరాలను కూడా బేఖాతరు చేస్తూ పాలవెల్లువ పథకాన్ని జగన్ ప్రభుత్వం కొనసాగించింది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం కొలువుదీరడంతో అమూల్ పాలవెల్లువ పథకాన్ని ఆపేస్తున్నట్లు ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలపై పాడి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

ఎన్నో ప్రగల్భాలతో ప్రజాధనం దుర్వినియోగం

జగనన్న పాల వెల్లువ ద్వారా పాడి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అరచేతిలో వైకుంఠాన్ని వైసీపీ ప్రభుత్వం చూపించింది. జిల్లాలో 38 కేంద్రాలను పాల సేకరణ కోసం అమూల్‌తో కలిసి వైసీపీ ప్రభుత్వం ప్రారంభించింది. దీనిలో 20 కేంద్రాలు నెలల వ్యవధిలోనే మూతపడగా 18 మాత్రం అరకొరగా కొనసాగుతున్నాయి. వీటి ద్వారా సేకరిస్తున్న పాలు 1200 లీటర్లలోపే కావడం గమనార్హం. దీని కోసం వైసీపీ ప్రభుత్వం చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. ఓ వైపు ఉన్న కేంద్రాలకే రైతుల నుంచే స్పందన లేక పోతే కొత్తగా మరో 90 కేంద్రాలను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామనే ప్రగల్భాలకు ఆరు నెలల క్రితం వైసీపీ తెరలేపింది. ఈ క్రమంలో బల్క్‌మిల్క్ కూలింగ్ కేంద్రాలు పేరిట కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వైసీపీ దుర్వినియోగం చేసింది. రైతులకు బిల్లులు చెల్లించడం మొదలు సిబ్బందికి జీతాల వరకు అడుగడుగునా నిర్లక్ష్యాన్ని గత ప్రభుత్వం ప్రదర్శించింది. సహకార డెయిరీల ద్వారా సజావుగా సాగుతున్న పాల సేకరణను అమూల్ రాకతో అస్తవ్యస్తం చేసిన ఘనత గత పాలకులకే దక్కింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో పాలసేకరణను తిరిగి గాడిన పెట్టడంతో పాటు పాడి రైతుల మేలు కోసం అమూల్ పాలవెల్లువ పథకాన్ని క్లోజ్ చేస్తున్నట్లు ఉత్తర్వులిచ్చింది. ఎక్కడైనా కేంద్రం నడుస్తుంటే మాత్రం అభ్యంతరం తెలపబోమని కానీ ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి సహకారం ఉండబోదనేది ఆదేశాల సారాంశం.

మద్దతు.. మొక్కుబడే

- వరికి క్వింటాకు రూ.117 పెంపు
- కేంద్రం మద్దతు ధరపై రైతుల్లో ఆగ్రహం
- సాగు వ్యయానికి పొంతన లేకుండా నిర్ణయం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)


గిట్టు బాటు ధర లేదు.. కనీసం మద్దతు ధర అయినా సాగు వ్యయానికి తగ్గట్లుగా ఉంటుందని ఆశించిన రైతులకు నిరాశే ఎదురైంది. ధాన్యం క్వింటా మద్దతు ధరను రూ.117 మాత్రమే పెంచి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంది. డీజిల్, ఎరువులు, పురుగుమందులు, కూలీ ధరలు పెరిగిన స్థాయిలో మద్దతు ధర పెంచకపోవడంపై అన్నదాతల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. సాగు వ్యయం ఆధారంగా మద్దతు ధర పెరుగుతుందని ఆశ పడిన వారికి నిరాశే మిగిలింది. వ్యవసాయ అవసరమైన డీజిల్ నుంచి ఎరువుల వరకు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని ఎంతో కాలంగా రైతులు డిమాండ్ చేస్తున్నా పాలకులు పట్టించుకోలేదని తాజా మద్దతు ధరలతో అర్థమవుతుంది. గత ఖరీఫ్‌లో క్వింటా ధాన్యం మద్దతు ధర రూ.2183 ఉండగా ప్రస్తుతం దానిని రూ.2300కి పెంచారు. రూ.500 నుంచి 600 వరకు పెంచి ఉంటే మేలు జరిగి ఉండేదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధరపై కేంద్రం పునరాలోచన చేయాలని రైతులు కోరుతున్నారు.

కందులు, పత్తికి పర్వాలేదు..

కందులకు మద్దతు ధర క్వింటాకు రూ.7000 నుంచి రూ.7550, పత్తికి క్వింటాకు రూ.6620 నుంచి రూ.7121కి పెరిగింది. కందులు క్వింటాకు రూ.550, పత్తికి క్వింటాకు రూ.501 మద్దతు ధర పెంచడం పర్వాలేదని రైతులు అంటున్నారు. మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాకు రూ.2090 నుంచి 2225కి పెంచారు. అంటే క్వింటాకు రూ.135 నామమాత్రంగా పెంచారని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న, పత్తి, కందికి కూడా ఇంకా మద్దతు ధర పెంచాలని రైతులు కోరుతున్నారు. ఎరువుల సబ్సిడీని పెంచాలని, పురుగు మందుల ధరలు తగ్గించాలని రైతులు కోరుతున్నారు.

కష్టంగా కౌలు సాగు..

పంటల సాగు గిట్టుబాటు కాకపోవడంతో పొలాలు కౌలుకు తీసుకునేందుకు కూడా రైతులు ముందుకు రావడంలేదు. ఇబ్బడిముబ్బడిగా సాగు వ్యయం పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. పంటల సాగుకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీలను ప్రభుత్వం ఎత్తివేసింది. గతంలో జింక్, బోరాన్ తదితర పోషకాలను ఉచితంగా పంపిణీ చేసేవారు. వీటిని ఎత్తివేశారు. సాగుకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను నిలిపివేశారు. వ్యవసాయానికి ఉన్న సబ్సిడీలను అన్నింటినీ తగ్గించి వేశారు. ఈ కారణాలతో వరి సాగు వ్యయం భారీగా పెరిగింది. గిట్టుబాటు ధర కల్పించలేని ప్రభుత్వం కనీసం మద్దతు ధరనైనా పెంచితే రైతులకు మేలు జరిగి ఉండేది.



అద్దంకిలో.. నకిలీ పట్టాలు

- పేదలకు అంటగట్టి సొమ్ము చేసుకున్న వైసీపీ నేతలు
- రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు టీడీపీ సిద్ధం

అద్దంకి, జూన్ 19: అద్దంకిలో నకిలీ పట్టాలు కలకలం రేపుతున్నాయి. అద్దంకిలోని ఎన్టీఆర్ నగర్, టైలర్స్ కాలనీ, కలవకూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. అయితే వాటి సంరక్షణపై రెవెన్యూ అధికారులు పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో కొందరు వైసీపీ నేతలకు వరంగా మారింది. ఈ క్రమంలో ఆ స్థలాలకు నకిలీ పట్టాలు సృష్టించి ఒక్కో ప్లాటు లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు అమ్మకాలు చేసినట్లు తెలుస్తుంది. సుమారు 50కిపైగా ఇళ్ల స్థలాల పట్టాలు సృష్టించి అమ్మకాలు చేసినట్లు సమాచారం. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయించాలన్న ఉద్దేశంతో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలపై ఆరా తీయడం ప్రారంభించారు. దీంతో నకిలీ పట్టాలతో వైసీపీ నాయకుల వద్ద స్థలాలు కొనుగోలు చేసిన లబ్ధిదారులు పరుగులు తీశారు. వారి వద్ద ఉన్న ఇళ్ళ స్థలాల పట్టాల జిరాక్స్‌లను తీసుకుని పరిశీలించగా అవి నకిలీ పట్టాలుగా తేలింది. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులకు నకిలీ పట్టాలపై ఫిర్యాదు చేసేందుకు టీడీపీ నేతలు సిద్ధం అవుతున్నారు. నకిలీ పట్టాలు సృష్టించిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేస్తే నకిలీ పట్టాల బాగోతం మరింత వెలుగు చూసే అవకాశం ఉంది.

రాష్ట్రాభివృద్ధికి కృషి చేయండి

● మంత్రి అనగానితో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు



రెవెన్యూ మంత్రి అనగానితో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

రేపల్లె, జూన్ 19: రాష్ట్రాభివృద్ధి కోసం మంత్రి అనగాని కృషి చెయ్యాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఆకాంక్షించారు. బుధవారం రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కుంటుపడిన రెవెన్యూ విభాగాన్ని అన్ని విధాలా ముందుండి నడిపించాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావు కోరారు.

మంత్రిగా అనగాని నేడు పదవీ బాధ్యతల స్వీకరణ..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఉదయం 11.36 నిమిషాలకు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, సహచర మంత్రులను కలవనున్నారు.



సీటీఆర్ఐ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు

పరిశోధనలను పునర్ వ్యవస్థీకరించాలి

● సీటీఆర్ఐ ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఐసీఏఆర్ డీజీ

గుంటూరు, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య పంటలకు సంబంధించిన పరిశోధనలను పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షుపాఠక్ అన్నారు. బుధవారం మిర్చియార్డు రోడ్డులోని సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. తొలుత సంస్థ ఆవరణలో స్వాతంత్ర్యానికి ముందు 1936లో నిర్మించిన పరిశోధనశాల భవనాన్ని సందర్శించారు. అనంతరం పొగాకులో కొత్తగా రూపొందించిన వంగడాలు, పొగాకు పంట నుంచి తీసిన ఆయిల్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో సాగు జరుగుతున్న మిర్చిలో హైకలర్ వెరైటీని తాము గుర్తించామని చెప్పారు. ఆరకం మిర్చికి పేటెంట్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీటీఆర్ఐ అధికారులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు విద్యా కిట్లు !

- విద్యామంత్రి నారా లోకేశ్ ప్రకటన
- పుస్తకాలు, యూనిఫాం, బ్యాగు తదితర వస్తువుల పంపిణీ
- ప్రభుత్వ యాజమాన్య కళాశాలల నుంచి ఇండెంట్ స్వీకరణ
- ఉమ్మడి జిల్లాలో 18, 675 మందికి లబ్ధి
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు



ప్రభుత్వ వృత్తి విద్యాజూనియర్ కళాశాల (గుంటూరు)

గుంటూరు(విద్య),జూన్ 19: ఇంటర్ విద్యార్థులకు ఈ ఏడాది నుంచి విద్యా కిట్లు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటన చేయడంతో పాటు జులై నెలాఖరులోగా దీనికి సంబంధించిన వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేయడంతో ఇంటర్ బోర్డు అధికారులు అప్రమత్తం అయ్యారు. నారా లోకేశ్ ప్రకటనతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్, కేజీబీవీ (కస్తూరిబా గాంధీ విద్యాలయాలు), మోడల్ స్కూల్స్, హైస్కూల్ ప్లస్, రెసిడెన్షియల్ యల్ స్కూల్స్ దాదాపు 60కి పైగా ఉన్నాయి. ఇందులో రెసిడెన్షియల్, కేజీబీవీల్లో ప్రభుత్వం పుస్తకాలు, యూనిఫాం, నోట్ పుస్తకాలు అందిస్తున్నారు. మిగితా చోట్ల ఇంటర్ చదివే సుమారు 18వేల మంది విద్యార్థులు టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు, యూనిఫాం వంటి వాటిని బయట కొనుగోలు చేస్తున్నారు. ఇందుకోసం ఒక్కోవిద్యార్థిని సగటున రూ. 2500 వరకు ఖర్చుచేయాల్సి వస్తోంది. ప్రతి ఏటా ఈ మొత్తం పేద విద్యార్థులకు భారమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వమే నోట్ బుక్స్, టెక్స్ట్‌బుక్స్, యూనిఫాం పంపిణీ చేయాలని నిర్ణయించడంతో విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సమాచారం సేకరిస్తున్న ఇంటర్ బోర్డు

ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యా సంస్థల్లో ఇంటర్ చదివే విద్యార్థుల వివరాలు ఇప్పటికే ఇంటర్‌బోర్డు సేకరిస్తున్నట్టు ఆర్‌ఐవో జేకే జుబేర్ వెల్లడించారు. గుంటూరు జిల్లాకు సంబంధించి ఇప్పటికే విద్యార్థుల డేటా సిద్ధం చేశామని, మొదటి సంవత్సరం అడ్మిషన్లు ముగిశాక పూర్తి వివరాలు వస్తాయని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వలన పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు కొంత ఆర్థిక భారం తప్పుతుందని అధ్యాపకులు చెబుతున్నారు.



పూజలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్, పక్కన ఆలయ ధర్మకర్త లింగమనేని దంపతులు

మహిమాన్వితం.. దశావతారుని ఆలయం

● మంత్రి నాదెండ్ల మనోహర్

పెదకాకాని, జూన్19: మహిమాన్విత దేవాలయం దశావతారుని ఆలయం ప్రసిద్ధి గాంచుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగల దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి మనోహర్‌కు ఆలయ మర్యాదలతో మన స్వాగతం పలికారు. అనంతరం ఆయన దశావతార వెంకటేశ్వర స్వామి, మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దశావతార వెంకటేశ్వరస్వామి ఆలయం రానున్న రోజుల్లో మరింతగా భక్తుల మన్నల్ని పొందుతుందని అన్నారు. భారతదేశంలో ఎక్కడలేని విధంగా స్వామివారి అన్ని అవతారాలను ఏకశిల్పంగా తయారు చేయటం, మన ప్రాంతంలో ఆలయం నిర్మించటం ఎంతో ఆనందదాయకం అన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగమనేని రమేష్, సుమన దంపతులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పాదయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

టీడీపీ నాయకుల పాదయాత్ర

● ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

పెదకాకాని, జూన్ 19: ఎన్నికల్లో పొన్నూరు నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అఖండ మెజార్టీతో గెలవాలని నంబూరు గ్రామానికిచెందిన టీడీపీ నేతలు తెలంగాణ రాష్ట్రంలోని కొండగట్టు అంజనేయస్వామికి మొక్కుకున్నారు. నంబూరు గ్రామ ఎంపీటీసీ దొడ్డక శిరీష భర్త శ్యామ్ బాబు, దొడ్డక బ్రహ్మయ్య స్వామి మొక్కు తీర్చుకోవడానికి బుధవారం నంబూరు గ్రామం యాదవపాలెంలోని రామాలయం గుడి దగ్గర నుంచి పాదయాత్రకు బయలుదేరగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు మాకినేడి జయరామిరెడ్డి, సీనియర్ నాయకులు కుసం బ్రహ్మారెడ్డి, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీకి ప్రజలు సరైన బుద్ధి చెప్పారు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

- పేదవాడు రూ. 500 కోట్ల ప్యాలెస్‌ను ఎలా నిర్మించాడు ?
- అక్రమ సొమ్ముతో కాంప్లెక్సులు కట్టుకున్న కాసు
- గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఫైర్

పిడుగురాళ్ల జూన్ 19: వికృత వైసీపీ అరాచక పాలనకు ప్రజలు సరైన బుద్ధి చెప్పారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 151 సీట్లు వచ్చాయన్న అహంకారంతో రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టారన్నారు. మూడు రాజధానుల పేరుతో నాటకాలాడిన జగన్ రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. చంద్రబాబు, లోకేశ్‌లపై, కుటుంబ సభ్యులపై వ్యక్తిగతంగా మాట్లాడిన మాటలు, చంద్రబాబును జైలుకు పంపటం వైసీపీ పతనానికి నాంది అని యరపతినేని వివరించారు. ఈ అఖండ విజయంతో తాము పొంగిపోకుండా బాధ్యత మరింత పెరిగిందని భావిస్తున్నామన్నారు. తనకు తాను పేదవాడు అని చెప్పుకునే జగన్ రూ.500 కోట్లతో రుషికొండ రాజమహల్‌ను ఎలా నిర్మించాడని ప్రశ్నించారు. గడచిన ఐదేళ్లలో గురజాల నియోజకవర్గంలో 11 మంది టీడీపీ శ్రేణు హత్య, అక్రమ మైనింగ్‌తో 8 మంది చిన్నారుల మృతి జరిగినా ఎటువంటి విచారణ చేయలేకపోవటం బాధాకరమన్నారు. గురజాలలో అక్రమ సొమ్ముతో నరసరావుపేట, హైదరాబాద్‌లో కాంప్లెక్సులు కట్టడమే కాసు మహేష్‌రెడ్డికి తెలుసు అన్నారు. వైసీపీ లాగా హింస, దాడులు టీడీపీ నేతలు ఎవరు చేయవద్దని, ఆలా ఎవరైనా చేస్తున్నట్లు తన దృష్టికి తన వ్యక్తిగత ఫోన్ నెంబర్ ద్వారా తెలియజేయాలని గత వారమే ప్రకటించడం జరిగిందని యరపతినేని తెలిపారు. మీరు ఇచ్చిన భరోసా మాకు ఎంతగానో నచ్చిందని వైసీపీ నేతలు కొందరు ఫోన్ ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు ముందు పిడుగురాళ్ల బైపాస్‌రహదారి, మెడికల్ కళాశాల, జగనన్న కాలనీల్లో శిలాఫలకాలు వేయటమే కాని పనులు పూర్తిచేద్దామన్న శ్రద్ధ కాసు మహేష్‌రెడ్డికి లేదన్నారు. గుత్తికొండ, దైదా, పొర్లం పాడు, ప్రజు పాలెంలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. తాను ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానన్న కాసు కుటుంబం ఇచ్చినమాటకు ఉంటుందన్న నమ్మకం తనకు ఉందని తెలిపారు. సమావేశంలో పొందుగల శ్రీను, వడ్డ వల్లి నరేశ్వర రావు, తురకా వీరాస్వామి, సయ్యద్ అమీర్ అలీ, వెంకటేశ్వర్లు, రమేష్, హనుమంతరావు, ఎటీఏజీ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పుల్లారావు, మంత్రి మనోహర్‌లకు శుభాకాంక్షలు తెలుపుతున్న క్రిస్టినా దంపతులు

స్థానిక సంస్థలకు మంచి రోజులు

● జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టినా దంపతులతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 19: ప్రజా ప్రభుత్వంతో రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ఆన్నింటికి మళ్ళీ మంచిరోజులు వచ్చాయని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం ప్రత్తిపాటిని ఆయన నివాసంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, ఆమె భర్త సురేష్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర ప్రగతి తిరిగి పట్టాలెక్కడం ఖాయమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల పరిపాలనకు కేంద్ర బిందువైన జిల్లా పరిషత్ కార్యాలయం ద్వారా గ్రామాల అభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచించారు.

మంత్రి నాదెండ్లను కలిసిన జడ్పీ ఛైర్ పర్సన్

గుంటూరు సిటీ : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణులను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

ఇద్దరు కోఆప్షన్ సభ్యుల రాజీనామా ఆమోదం

మాచర్ల రూరల్, జూన్ 19: మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘంలో వైసీపీకి చెందిన కోఆప్షన్ సభ్యులు అన్నం అనంతరామయ్య, షేక్ యాసిన్‌బాబులు తమ పదవికి రాజీనామా చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు తెలిపారు. వీరి రాజీనామాలు ఆమోదం పొందాయన్నారు. పట్టణంలోని అన్నా క్యాంటీన్ ఆధునీకరణకు రూ.4 లక్షలు మంజూరు చేశామని, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు ఐదు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నట్లు చెప్పారు. పట్టణ పరిధిలో మహిళలు ఇబ్బంది పడుతుండడంతో ప్రధాన సెంటర్లలో టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామని కమిషనర్ వెంకటదాసు తెలిపారు.

1400 గ్రాముల గంజాయి పట్టివేత

మంగళగిరి, జూన్19: గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం అదుపులోకి తీసుకున్నట్టు పట్టణ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మంగళగిరి పట్టణానికి చెందిన షేక్ మహబూబ్‌సుభానీ, కాజ గ్రామానికి చెందిన దొడ్డక పవన్‌కుమార్‌లు మంగళగిరి రైల్వేస్టేషన్ సమీపంలో గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఆకస్మికంగా దాడి చేసినట్లు చెప్పారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 1400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. గంజాయి సరఫరా మూలాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

తాడేపల్లి పాతూరు గ్రామంలో..

తాడేపల్లి: ప్రాతూరు గ్రామంలో గంజాయి విక్రయాలు జరుపుతున్న ప్రశాంత్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 1200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని సీఐ కళ్యాణ్‌రాజు తెలిపారు. అనంతరం నిందితుడిని కోర్టుకు హాజరుపరిచామన్నారు. గంజాయి కలిగివున్నా, అమ్మకాలు జరిపినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ ప్రజలను కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి మృతి

కాకుమాను, వట్టిచెరుకూరు, జూన్ 19: రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతిచెందిన ఘటన బుధవారం జరిగింది. వట్టిచెరుకూరు పోలీసులు, కాకుమాను మండల విద్యాశాఖాధికారి కెన్నడీ తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు పట్టణానికి చెందిన పాగోలు విజయ్‌కుమార్(45) కాకుమాను మండలం వల్లూరు ఎంపీయూపీ పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై గుంటూరునుంచి వల్లూరు పాఠశాలకు వచ్చేక్రమంలో విజయకుమార్ వద్ద విజయకుమార్ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. ఆతడిని 108 వాహనంలో గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వట్టిచెరుకూరు పోలీసులు తెలిపారు. మృతుడు విజయ్‌కుమార్‌కు భార్య కుమార్తె ఉన్నారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న కాకుమాను మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

చరిత్రహీనుడు జగన్‌రెడ్డి

●టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, జూన్19(ఆంధ్రజ్యోతి): వ్యతిరేకుల, బెట్టింగ్‌ముఠా నేతలకు ప్రతిష్ఠాత్మక నీటిపారుదలశాఖనిచ్చిన రాష్ట్ర ప్రజల జీవనాడైన పోలవరం ప్రాజెక్టును ఐదేళ్ళపాటు వెనక్కు తీసుకెళ్ళిన చరిత్రహీనుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండున్నర సంవత్సరాలపాటు నీటి పారుదల శాఖామంత్రిగా వెలగబెట్టిన అంబటి పోలవరం ప్రాజెక్టు గురించి తనకేమీ అర్థం కాలేదని ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అలాంటి అంబోతులందరికీ ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. చంద్రబాబు హయాంలో 72 శాతం పనులు పూర్తయితే, జగన్ హయాంలో కేవలం 5 శాతం మాత్రమే పూర్తయ్యాయని నివేదికలు చెప్పటం చూసి వైసీపీ నేతలు సిగ్గు పడాలన్నారు. జగన్ ఐదేళ్ల పాలనపై కేంద్ర ప్రభుత్వం కానీ, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత కానీ విచారణ జరిపిస్తే కేబినెట్ మొత్తం జైల్లోనే ఉంటారని అన్నారు. జగన్‌లాంటి ఆర్థిక, ఆరాచక, అవినీతి, ఫ్యాక్షన్ నేరస్తుడు రాజకీయాల్లో ఉండటం ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం మంచిది కాదని కనపర్తి హెచ్చరించారు.

బంగారం కోసం వచ్చి.. వృద్ధురాలి హత్య

● వినుకొండ పట్టణంలో ఘటన..

వినుకొండటౌన్, జూన్, 19: వృద్ధురాలిని గొంతు నులిమి హత్యచేసిన ఘటన పట్టణంలోని కొత్తపేట ఎన్‌ఎస్‌పీ కాలనీకట్ట బజారులో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కాలవ కట్ట బజారులో నివాసం ఉంటున్న కోటేశ్వర్రు (75), భర్త ప్రభుదాసు కలిసి జీవనం సాగిస్తున్నారు. బుధవారం సాయంత్రం భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో, గుర్తు తెలియని ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వచ్చి, ఇంట్లో ఉన్న కోటేశ్వర్మ వద్దకు వెళ్లి మెడలో బంగారం అపహరించేందుకు ప్రయత్నించారు. ఆక్రమంలో పెనుగులాట జరిగింది. దుండగులు ఆమె మెడ నులిమి హత్యచేసిన ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి ఘటనా ప్రాంతానికి చేరుకుని, మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. మృతురాలికి భర్త, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

56,368 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూన్19 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 56,542 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 53,638 అమ్మకం జరిగినట్టు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 16,907 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	8500	18000	334	9500	16000
నెంబరు. 5	9000	16000	నెంబరు. 5	9300	15800
273	13000	17000	273	15000	15500
341	9000	17000	341	8500	17000
4884	12500	12500	4884	–	–
సూపర్ 10	–	–	సూపర్ 10	–	–
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20000	తేజ	10000	19500
బ్యాడిగి	8500	17000	బ్యాడిగి	10000	17000
దేవనూరు డీలక్స్	9000	16700	దేవనూరు డీలక్స్	10000	16000
తెల్లకాయలు	4500	11500	తెల్లకాయలు	5000	12000

న్యూజిలాండ్‌లో మెరిసిన తెలుగు తేజం

● స్కేటింగ్‌లో తేజేష్ బంగారు పతకం కైవసం



19 సీపీటీ 3 - తండ్రి, తాతలతో తేజేష్

చిలకలూరిపేట, జూన్ 19: పల్నాడుజిల్లా చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామానికి చెందిన తేజేష్, న్యూజిలాండ్‌లోని న్యూ ప్లై మౌత్ వేదికగా జరిగిన ప్రపంచ స్కేట్ ఓషియానియా అండ్ పసిఫిక్ కప్ ఛాంపియన్ షిప్ 2024లో మూడు పతకాలు కైవసం చేసుకున్నాడు. జూన్ 13 నుంచి 17 వరకు జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు. సోలో డ్యాన్స్ స్కేటింగ్‌లో సిల్వర్ పతకాన్ని సాధించాడు. ఫ్రీ స్టైల్ ఆర్టిస్టిక్ రోలర్ విభాగంలో బ్రాంజ్ మెడల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇలా ఒకే వేదికపై మూడు పతకాలు సాధించి రికార్డు సృష్టించాడు. వచ్చే సెప్టెంబరులో ఇటలీ వేదికగా జరగనున్న స్కేటింగ్ వరల్డ్ ఛాంపియన్ షిప్‌కు అర్హత సాధించాడు. ఒలింపిక్స్‌లో బంగారు పతకమే తన లక్ష్యమని తేజేష్ అంటున్నాడు. కాగా బుధవారం చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తేజేష్ తన తండ్రి తాతలతో కలిశారు. ఈ సందర్భంగా తేజేష్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి అభినందించారు.

18 ఏళ్ల వయసుకే 152 పతకాలు ..

పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టుగా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మూడేళ్ల వయస్సునుంచే తేజేష్ స్కేటింగ్‌లో శిక్షణ తీసుకున్నాడు. హైదరాబాద్ నానారంలోని డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఇంటర్ విద్య పూర్తి చేసిన తేజేష్ 18 ఏళ్ల వయసుకే 152 పతకాలు తన ఖాతాలో వేసుకున్నాడు.

200 బస్తాల వరి విత్తనాలు సీజ్



తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

చేబ్రోలు,జూన్19: అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన 200 బస్తాల వరి విత్తనాలను సీజ్ చేసినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీహరిరావు తెలిపారు. చేబ్రోలులోని వైసీపీ నేత ముసలా వేణు ఇంటి వెనుక ఉన్న గోడౌన్‌లో రూ. 3.96 లక్షల విలువైన 200 బస్తాల వరి విత్తనాలు ఉన్నట్టు సమాచారం అందగా సోదాలు నిర్వహించి వాటిని సీజ్ చేసి నట్టు విజిలెన్స్ అధికారులు తెలిపారు. అయితే చేబ్రోలులోని రాధా ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు ఆ విత్తనాలను తనవేనని చెప్పటంతో అనుమతులు లేని ప్రదేశంలో విత్తనాలు నిల్వ ఉంచినందుకు గోపిశెట్టి శ్రీనివాస్, ముసలా వేణు పై 6ఏ కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో ఏవో కే. రమణకుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్యాకింగ్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్. 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	140, 149.160
చికెన్ విత్ స్కిన్	268.00
చికెన్ స్కిన్ లెస్	278.00

గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ వారి ప్రకటన

ఆర్.సి.నెం:287/2024/సెప్.4, తేది. 18.06.2024

వేలము నోటీసు

గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ ఆధీనంలోని అచ్చంపేట మండల పరిధిలోని దామర్ల (పెదపు), చింతపల్లి (చిన్న), గింజుపల్లి (చిన్న), తాడువాయి (పెదవు), మాదిపాడు (పెదవు), మరియు మాదిపాడు (లక్కల) రేవులకు, మాచవరం మండలములోని గోవిందాపురం ఇల్లుకల్లు రేవులకు, అమరావతి మండలంలోని దిడుగు, ధరణికోట, కొల్లపర మండలములోని వల్లభాపురం రేవులకు సంబంధించిన పడవల రేవుల్లో పాటలు నిర్వహించి యేటి 2024-25 సం.నకు తేది. 01.07.2024 నుండి తేది: 31.03.2025 వరకు గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము గుంటూరు నందు బహిరంగ వేలము పాటలు గుంటూరు నందు పూర్తి చేసిన సీల్ టెండర్లు ది. 27.06.2024వ తేదీ ఉదయం 10.00 గం.ల నుండి మధ్యాహ్నం 02.00 గం.ల వరకు స్వీకరించబడును. మధ్యాహ్నం 02.30 గం.ల నుండి బహిరంగ వేలం నిర్వహించబడును. మిగిలిన వివరములకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, గుంటూరు పని దినము వేళలలో సెక్షన్ 'H' నందు తెలుసుకొనవలెను.

సం/- ముఖ్యకార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, గుంటూరు.



ఉద్యోగావకాశాలు

➡ Wanted Female educational counselors for a reputed organization. Qul: Any Degree. Call: +91 81860 89646 AJG-191294

➡ Telugu, Hin, English, PS, Ns, social for high school and also primary classes. Need Academic Incharges, Cont: Sarojini vidyalayams pulladigunta & prathipadu Guntur(dt). 95425 47509, 9491213407. AJG-191147

➡ ది గ్రాండ్ మ్యాట్రిమోనియల్ సెర్వీస్ నందు పనిచేయుటకు కొరకు మహిళా ఉద్యోగులు కావలెను. సంప్రదించండి. ఫోన్: 82972 76969, 90520 31777 AJG-191453

➡ దరఖాస్తు వేద గురుకులం, రాయపూడి గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లాలో 6 నుండి 10వ తరగతి వరకు బోధనకు B.Sc చదివిన ఉపాధ్యాయులు కావలెను. సంప్ర: 9985978380, 9440632175. AJG-191360

➡ S.M.R. హాస్పిటల్ నందు పనిచేయుటకు జనరల్ డ్యూటీ, రిసెప్షనిస్ట్, MPF కావలెను. ఆఫీస్ బాయ్స్ తదితరులు కావలెను, ఫోన్ మెడికల్ 205. గుంటూరు. 9440271577, 8309203587 RK-2393

FLAT FOR SALE

➡ 2BHK, 1150 sft, ఉత్తర ఎక్స్‌టెన్షన్, నల్లపాడు గుంటూరు ప్రక్కన శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరలో 100% వాస్తుతో అమ్మబడును. సంప్రదించండి: 9849 851331, 7989958789. AJG-184612

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్న బంగారమును రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% నమ్మకంగా. సంప్ర: 88024 89999 AJB-194761

పోయినవి

➡ Ravipati Padma Seshu D/o Siva Prasad, R/o, D.No.1-29-16, Siri Heights, Nazer Peta, Tenali, Guntur Dt, A.P. I lost my passport bearing No- N 6284892, while I was talking Xerox copies at near Nazer Peta to Kothapeta, T.B road, Tenali, Guntur Dt. If anybody found it please inform me through Cell no: 9959078766. AJG-191192

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

➡ గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామం, రీస నెం. 3-46 లో ఇంటి స్థలం ... డాక్యుమెంట్ నెం: 6622/2011 ... 30-04-2021 ... 6622/2011 ... 3116/2005, 4242/2004 ... 3462/1994 ... సెల్ : 9440248841 RK-2396

CHANGE OF NAME

➡ I, HASEENA BEGUM W/o. SHAIK NAGULA (Old name), resident of D.No: 6-139, Darga Street, Vadlamudi Village, Chebrolu Mandal, GUNTUR District, A.P. I have changed my name as SYED HASEENA BEGUM W/o. SYED MAZEHAR ALI (New name) As for Aadhar, Hereafter my name is known as SYED HASEENA BEGUM. AJG-191191

➡ I, Tiruveedula Rattaiah Gupta S/o. Nagamba R/o 2-159/1, Mamillapalli PO Ponnur Md Guntur Dt have changed my name to Tiruveedula Rattaiah Gupta S/o Nagamamba for all purpose. AJH-11253

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో విచారణలు పూర్తి చేసుకుని నిర్ణయం తీసుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారుల ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించిన పాఠకుల బ్యాంక్ అకౌంట్లు ద్వారా/ ఇతరత్రా సమ్మతించడం ... మోసాలకు ప్రకటనదారులతో జరుపుచు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు

ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు

99854 03281

సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!



ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న, ఎడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 99639 84109
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్: 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

సికిల్‌సెల్ ఎనిమియావ్యాధి నిర్మూలన మిషన్ పోస్టర్ల ఆవిష్కరణ

బాపట్ల, జూన్ 19 : జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాపట్ల కలెక్టరేట్‌లోని స్పందన హాలులో బుధవారం సికిల్‌సెల్‌ఎనిమియా వ్యాధి నిర్మూలన మిషన్‌కు సంబంధించిన పోస్టర్‌లు, పాంప్లెట్, ఫ్లిప్‌బుక్‌లను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ లాంఛనంగా ప్రారంభించి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సికిల్‌సెల్ ఎనిమియా అనేది గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నదని, ఆ ప్రాంతాలలో పుట్టిన బిడ్డ నుంచి 40 సంవత్సరాలు వయసు కలిగిన అందరికి అవగాహన కల్పించటం, అలాగే వారికి నిర్ధారణ పరీక్షలు, కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, డిస్ట్రిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫణిదూద్‌శెట్టి, బాపట్ల జిల్లా ఇమ్యునైజేషనాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, బాపట్ల జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలు ప్రారంభం

బాపట్ల, జూన్ 19 : బాపట్ల ఎస్ఎన్‌పీ అగ్రహారంలో ఉన్న శ్రీగంగాపర్వతవర్ధని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలు బుధవారం వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం స్వామివారికి సుప్రభాతం, శివస్తోత్రం, లలితసహస్రనామపారాయణ, గోపూజ, విశేష అభిషేకం, స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెగా అలంకరించటం, సాయంత్రం ధ్వజారోహణ జరిగాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజిలో నేడు స్పాట్ అడ్మిషన్లు

బాపట్ల, జూన్ 19 : తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజి కళాశాలలో మూడేళ్ళ డిప్లొమా కోర్సు, రెండేళ్ళ (లేటరల్ ఎంట్రీ) కోర్సు ప్రవేశాలకు గురువారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు బాపట్ల జిల్లా చేనేత, జౌళీ శాఖాధికారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. హ్యాండ్లూల్ అండ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజిలో మూడేళ్ళ డిప్లొమా కోర్సు, రెండేళ్ళ (లేటరల్‌ఎంట్రీ) కోర్సుతోపాటు శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వ జౌళీశాఖ సర్టిఫికెట్‌లు జారీ చేస్తారని తెలిపారు. విద్యార్థులు అన్ని సర్టిఫికెట్‌లతో వెంకటగిరిలోని కళాశాలకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

వైసీపీ దిమ్మె పగలగొట్టటంపై టీడీపీ ఖండన

కర్లపాలెం, జూన్ 19 : కర్లపాలెంలోని వైసీపీ కార్యాలయం దగ్గర ఉన్న జెండా దిమ్మెను పగలగొట్టటాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం తీవ్రంగా ఖండించారు. జెండా దిమ్మెను వైసీపీ వారే పగలగొట్టుకొని టీడీపీ నాయకులు పగలగొట్టారని నిందించటం మానుకోవాలని మండల టీడీపీ నాయకులు ముక్తకంఠంతో అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ జెండా దిమ్మెను పగలగొట్టటం తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నక్కల వెంకటస్వామి, ఏపూరి భూపతిరావు, పిట్ల వసంతరెడ్డి, షేక్.బాజి, రాజశేఖర్, బుల్లియ్య, చిన్న, మాడా శ్రీనివాసరావు, హీరో శ్రీనివాసరెడ్డి, కుమ్మరిగంట దాసు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు

భట్టిప్రోలు, జూన్ 19 : రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన కుక్కల వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. స్థానిక బౌద్ధ స్థూపం ఆవరణలో బుధవారం జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక జరిగింది. మండల కమిటీ అధ్యక్షుడిగా కుక్కల వెంకటేశ్వరరావు, సెక్రటరీగా ఎస్.ఆనందరావు, కోశాధికారిగా పోలన రమణలతో పాటుగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు చెప్పారు. జిల్లా నాయకులు చెరుకూరి వెంకటేశ్వరరావు, నాగరాజు, అంకమ్మ, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో అవాంతరాలు తలెత్తకూడదు

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, జూన్ 19 : బాపట్ల నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలకు తాగునీరు సరఫరా విషయంలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకూడదని బాపట్ల నియోజకవర్గ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల నియోజకవర్గ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖాధికారులతో బుధవారం ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న మంచినీటి చెరువులు నిరంతరం తాగునీటితో నిండి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి చెరువుల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.

ప్రపత్త్యాంజనేయస్వామికి నరేంద్రవర్మ పూజలు

బాపట్ల, జూన్ 19 : బాపట్ల పట్టణంలో ఉన్న శ్రీ సువర్చల సమేత ప్రపత్త్యాంజనేయస్వామి దేవాలయంలో బుధవారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ స్వామివారికి విశేష పూజలు నిర్వహించి మొక్కుబడి తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీనివాసుల కృష్ణమాచార్యులు, వినుకొండ భార్గవ్ వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలను నరేంద్రవర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ సత్యంబాబు, నారాయణ పవన్‌కుమార్, వక్కలగడ్డ శ్రీనివాసరావు, కోళ్ళపూడి శశి, జయనాగరాజు పాల్గొన్నారు.

హైవెండ్‌లో ఘనంగా ఫాదర్స్‌డే

కర్లపాలెం, జూన్ 19 : కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్‌లో బుధవారం ఫాదర్స్‌డే వేడుకలు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నడుమ కోలాహలంగా జరిగాయి. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సాయిమహేంద్రబాబు, ఉపాధ్యాయులు లక్ష్మీప్రసన్న, డైరెక్టర్ పెదమల్లు చాంధిని, ఛైర్మన్ పెదమలు ఉదయచంద్రరావు, రఫీ, షర్మిల, రహీం, రామలక్ష్మీ, రజియాసుల్తానా, సుమలత, గోపి, వసంతలక్ష్మీపాల్గొన్నారు.

శ్రీబగళాముఖిని దర్శించుకున్న తెలంగాణ డీఐజీ సతీమణి

పిట్టలవానిపాలెం, జూన్ 19 : చందోలులో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి దేవస్థానానికి బుధవారం తెలంగాణ రాష్ట్ర డీఐజీ నారాయణ నాయక్ సతీమణి పావని విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య తనయుడు శ్రీమన్నారాయణమూర్తి కుటుంబసమేతంగా పూజలు నిర్వహించుకున్నారు. వారిని ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు.

మొక్కులు తీర్చుకునేందుకు శ్రీశైలం వెళ్లిన నేతలు

కర్లపాలెం, జూన్ 19 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, బాపట్లలో వేగేశన నరేంద్రవర్మ అద్భుత విజయం సాధించటంపై మండలంలోని ఏట్రవారిపాలెం పంచాయతీ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో మొక్కులు తీర్చుకునేందుకు బుధవారం టీడీపీ నాయకులు శ్రీశైలం బయలుదేరి వెళ్ళారు.

విదేశీ విద్యకు తిరిగి అంబేద్కర్ పేరు హర్షణీయం

భట్టిప్రోలు, జూన్ 19 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పేరును వైసీపీ ప్రభుత్వం తొలగించగా అధికారంలోకి వచ్చిన టీడీపీ తిరిగి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పేరును పెట్టడం హర్షణీయమని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కనపర్తి సుందరరావు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు చెందిన 27 పథకాలు తొలగించగా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మొదటిగా విదేశీ విద్య పేరుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు.

పిల్లలను బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

కొల్లూరు, జూన్ 19 : బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్షా అభియాన్ కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి శ్రీనివాసరెడ్డి సూచించారు. కొల్లూరు మండలంలో నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న కిట్స్ ప్రతి విద్యార్థికి అందే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఎఎస్‌వో సత్యసాగర్, ఎంఈవో జ్యోతి, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఉషారాణి, కె.నాగపాప, రిసోర్స్ పర్సన్ ధనరాజు, పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో...

భట్టిప్రోలు, జూన్ 19 : బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని జిల్లా సమగ్రశిక్ష సీఎంవో ఎస్.శ్రీనివాసరెడ్డి అన్నారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా భట్టిప్రోలు పంచాయితీ పరిధిలోని అద్దేపల్లి ఎంపీయూపీ స్కూల్‌లో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో కొత్తగా గుర్తించిన ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థినిని పాఠశాలలో చేర్పించి అడ్మిషన్ అందించి స్టూడెంట్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సత్యసాగర్, భవిత కేంద్రం ఐఈఆర్టీ రత్నాకర్, ఫిజియోథెరపిస్టు శరత్, సీఆర్‌పి సలోమి, పాల్గొన్నారు.

చందోలులో...

పిట్టలవానిపాలెం, జూన్ 19 : మండలంలోని చందోలు గ్రామపంచాయతీ పరిధిలో గల రెడ్లపాలెం ప్రాథమిక పాఠశాలను పిట్టలవానిపాలెం మండల విద్యాశాఖాధికారి-1 ఉయ్యూరి వెంకటేశ్వరరావు బుధవారం సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరుశాతం, ఉపాధ్యాయుల బోధన మెరుగ్గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షమీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్రదించండి 99854 11227 99854 02292

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం : శివప్రసాద్



శివప్రసాద్‌ను సన్మానిస్తున్న చెరుకుపల్లి మండల స్థాయి టీడీపీ నాయకులు

చెరుకుపల్లి, జూన్ 19 : సార్వత్రిక ఎన్నికల్లో అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించటంతో చెరుకుపల్లి మండలం టీడీపీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్‌ను దుశ్శాలువాలతో సన్మానించి అభి నందనలు తెలిపారు. శివప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభి వృద్ధి చేసే దిశగా అనగాని ముందుంటారని ఆయన అన్నారు. గెలుపు కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని హామీనిచ్చా రు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండవ తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోల్పోయినా దాడులకు తెగబడుతున్న వైసీపీ : సాయిబాబా

భట్టిప్రోలు, జూన్ 19 : అధికారం కోల్పోయినప్పటికీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే భ్రమంలో వైసీపీ గూండాలు టీడీపీ కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. టీడీపీ కార్యకర్త సుబ్బారావుపై మంగళవారం రాత్రి వైసీపీ గూండాలు దాడి చేశారు. దాడి చేసిన వైసీపీ గూండాలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ రజక సంఘానికి చెందిన, బీసీ కులానికి చెందిన సుబ్బారావుపై జరిగిన దాడి తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటామని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి మరలా ఇలాంటి ఘటనలు జరగకుండా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయిస్తామని సాయిబాబా హెచ్చరించారు. తనపై దాడి చేసిన కొల్లిపర బుల్లెబ్బాయ్‌పై స్థానిక స్టేషన్‌లో కేసు పెట్టేందుకు వెళ్తుండగా వైసీపీ నాయకులు గోలి శ్రీనివాసరావు, మోర్ల కోటేశ్వరరావులు అడ్డుగా వచ్చి ఎక్కడికి వెళ్తున్నావు మా మీదే ఫిర్యాదు చేస్తావా అంటూ స్థానిక పశువుల వైద్యశాలకు సమీపంలో దాడి చేశారని అదే సమయంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు వస్తున్న విషయాన్ని గమనించి పారిపోయారని బాధితుడు సుబ్బారావు వాపోయాడు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, యడ్ల జయశీలరావు, కంభం సుధీర్, ఆదిన బసవపున్నయ్య, కట్టా శరత్, జంగం శ్యాంసన్, ఇబ్రహీం బేగ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

రేపల్లె, జూన్ 19 : విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పవర్‌మ్యాక్ ఫౌండేషన్ అధినేత సజ్జా కిషోర్‌బాబు సోదరుడు సజ్జా కృష్ణ అన్నారు. మండలంలోని బొబ్బర్లంక, సింగుపాలెం, రేపల్లె పట్టణంలోని పలు ప్రాథమిక పాఠశాలలు, ఉప్పూడి, నల్లూరుపాలెం తదితర పాఠశాలలో 500 మంది విద్యార్థులకు బుధవారం పుస్తకాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో పవర్ మ్యాక్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలను అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు రామకృష్ణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

భట్టిప్రోలు, జూన్ 19 : జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి రోజున శివాజీ ఛత్రపతిగా బిరుదు ఇచ్చి బంగారు సింహాసనంపై ఉంచి పట్టాభిషేకం చేసిన రోజును హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు తెలిపారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఐలవరం గ్రామంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు, మండల సహ కన్వీనర్ వామనపల్లి కోటేశ్వరరావు, మాచర్ల రంగారావు, ఫణితపు నాగులు, జి.జగన్మోహనరావు, డోకుపర్తి శ్రీనివాసరావు, మహిళా కన్వీనర్ కొసనం వాణి పాల్గొన్నారు.



బాపట్ల వ్యవసాయ కళాశాలలో బుధవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి మొక్కను అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ, పుష్పగుచ్ఛం అందజేస్తున్న జేసీ శ్రీధర్, మొక్కను అందజేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్



'కథక్ కేంద్ర'లో నృత్యం, సంగీతం



దిక్సూచి DIKSUCHI

న్యూఢిల్లీలోని కథక్ కేంద్ర(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కథక్ డ్యాన్స్)- సంగీతం, కథక్ నృత్యం కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. హిందీ మాధ్యమంలో బోధన ఉంటుంది. అభ్యర్థులకు హిందీ, ఇంగ్లీష్ భాషలు చదవడం, రాయడం తెలిసి ఉండాలి. అడ్మిషన్ టెస్ట్‌లో సాధించిన మెరిట్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు స్టయిపెండ్ సౌకర్యం ఉంది.

కథక్ డ్యాన్స్: ఇందులో రెండు ఎలిమెంటరీ కోర్సులు, నాలుగు అడ్వాన్స్‌డ్ కోర్సులు ఉన్నాయి.

- **ఎలిమెంటరీ కోర్సులు:** అయిదేళ్ల ఫౌండేషన్ కోర్సు, మూడేళ్ల డిప్లొమా కోర్సు
- **అడ్వాన్స్‌డ్ కోర్సులు:** ఏడాది వ్యవధిగల ప్రిపరేటరీ ఫేజ్ కోర్సు, మూడేళ్ల డిప్లొమా ఆనర్స్ కోర్సు, రెండేళ్ల పోస్ట్ డిప్లొమా కోర్సు, ఆర్నెల్ల రిఫ్రెషర్ కోర్సు

సంగీతం: ఇందులో ఏడాది వ్యవధిగల సర్టిఫికెట్ కోర్సు(తబలా/పఖవాజ్/సారంగి/ఓకల్), మూడేళ్ల డిప్లొమా స్పెషల్ కోర్సు(తబలా/పఖవాజ్/సారంగి/ఓకల్) ఉన్నాయి.

నృత్యం కోర్సులకు అర్హత: ఫౌండేషన్ కోర్సులో ప్రవేశానికి కనీసం మూడోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థులకు జూన్ 1 నాటికి 10 నుంచి 15 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. కథక్ నృత్యంలో పరిచయం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

- డిప్లొమా కోర్సులో ప్రవేశానికి కనీస తొమ్మిదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థులకు జూన్ 1 నాటికి 15 నుంచి 20 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. సంగీతం, థియేటర్ ఆర్ట్స్, విజువల్ ఆర్ట్స్‌లో ఆసక్తి/అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- డిప్లొమా ఆనర్స్ కోర్సులో ప్రవేశానికి ఇంటర్/పన్నెండోతరగతి ఉత్తీర్ణతతోపాటు డిప్లొమా (కథక్) పూర్తి ఉండాలి. అభ్యర్థులకు జూన్ 1 నాటికి 19 నుంచి 23 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. హిందుస్థానీ ఓకల్ మ్యూజిక్, తబల/పఖవాజ్ శిక్షణ పొందినవారికి; లిటరేచర్, థియేటర్ ఆర్ట్స్, విజువల్ ఆర్ట్స్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- పోస్ట్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు డిప్లొమా ఆనర్స్(కథక్) పూర్తిచేసి ఉండాలి. అభ్యర్థుల వయసు జూన్ 1 నాటికి 21 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. లిటరేచర్, విజువల్ ఆర్ట్స్‌లో ఆసక్తి ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- రిఫ్రెషర్ కోర్సులో ప్రవేశానికి పోస్ట్ డిప్లొమా కోర్సు పూర్తిచేసి ఉండాలి. డ్యాన్స్ టీచర్‌గా పనిచేస్తూ ఉండాలి. అభ్యర్థుల వయసు జూన్ 1 నాటికి 40 ఏళ్లలోపు ఉండాలి.

సంగీతం కోర్సులకు అర్హత: సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశానికి అభ్యర్థులకు జూన్ 1 నాటికి 19 నుంచి 21 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. ఇంటర్/పన్నెండోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఓకల్ మ్యూజిక్‌లో అవగాహన తప్పనిసరి.

- డిప్లొమా స్పెషల్ కోర్సులో ప్రవేశానికి అభ్యర్థులకు 20 నుంచి 25 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఓకల్ మ్యూజిక్‌లో పరిజ్ఞానం ఉండాలి.
- **దరఖాస్తు ఫీజు:** రూ.200
- **దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 26
- **అడ్మిషన్ టెస్ట్ తేదీలు:** నృత్యంలో ఎలిమెంటరీ కోర్సులకు జూలై 2, 3, 4; నృత్యంలో అడ్వాన్స్‌డ్ కోర్సులు, సంగీతం కోర్సులకు జూలై 8, 9, 10
- **ఈ-మెయిల్:** admission@kathakkendra.in
- **వెబ్‌సైట్:** www.kathakkendra.in

ఐఐటీ ఇండోర్‌లో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ

ఇండోర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోసైన్సెస్ అండ్ బయో మెడికల్ ఇంజనీరింగ్- 'ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ' ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ బయోటెక్నాలజీ(జీఏటీ) 2024 స్కోర్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. అడ్మిషన్ పొందినవారికి నెలకు రూ.5,000ల ఫెలోషిప్ ఇస్తారు. రీసెర్చ్‌పై ఆసక్తి గల అభ్యర్థులు మూడో సెమిస్టర్‌లో ఎమ్మెస్సీ+పీహెచ్‌డీ డ్యుయెల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లోకి మారవచ్చు.



అర్హత వివరాలు: గుర్తింపు పొందిన కళాశాల నుంచి మూడు/నాలుగు/అయిదేళ్ల డిగ్రీ(బయాలజీ/బయోటెక్నాలజీ/అగ్రికల్చర్-బయాలజీ ఒక సబ్జెక్టుగా) ఉత్తీర్ణులై ఉండాలి. ప్రథమశ్రేణి మార్కులు తప్పనిసరి. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ బయోటెక్నాలజీ(జీఏటీ) 2024 అర్హత పొంది ఉండాలి. పీహెచ్‌డీలోకి మారాలనుకునేవారు సీఎస్ఐఆర్/యూజీసీ/డీబీటీ జేఆర్ఎఫ్ అర్హత పొంది ఉండాలి.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 21
- **దరఖాస్తుతోపాటు అప్‌లోడ్ చేయాల్సిన పత్రాలు:** పదోతరగతి, ఇంటర్ మార్కుల పత్రాలు, సర్టిఫికెట్లు; జీఏటీ-బీ 2024 ర్యాంక్ కార్డ్; కులం, వైకల్యం ధ్రువీకరణ పత్రాలు; అభ్యర్థి ఫొటో, సంతకం
- **వెబ్‌సైట్:** www.iiti.ac.in

ఉస్మానియా వర్సిటీలో ఇంటర్న్‌షిప్

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన 'ప్రొఫెసర్ టీ.నవనీత రావు సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం- నాలుగో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోంది. ప్రోగ్రామ్ వ్యవధి వారం. ఇందులో రీసెర్చ్ టెక్నిక్స్, టెక్నికల్ స్కిల్స్‌కు సంబంధించి శిక్షణ ఇస్తారు. జూన్ 24 నుంచి 29 వరకు ప్రతిరోజూ ఉదయం పది గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు శిక్షణ తరగతులు, వర్క్‌షాప్‌లు ఉంటాయి. లైఫ్ సైన్సెస్, ఫార్మసీ, కెమిస్ట్రీ విభాగాలకు చెందిన ఫ్యాకల్టీ మెంబర్లు, పీహెచ్‌డీ స్కాలర్స్, పీజీ స్టూడెంట్స్ దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం 40 మందికి అవకాశం కల్పిస్తారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత రుసుం చెల్లించి వర్సిటీ గెస్ట్ హౌస్‌లో వసతి సౌకర్యం పొందవచ్చు. అభ్యర్థులందరూ ల్యాబ్ కోట్, మాస్క్ వెంట తెచ్చుకోవాలి. ప్రోగ్రామ్ చివరలో అభ్యర్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇస్తారు.

- **రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.3,500
- **ఈ-మెయిల్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 23
- **ఈ-మెయిల్:** cfrdou@gmail.com
- **వెబ్‌సైట్:** www.osmania.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/475qNln లో చదవండి.

కొండా లక్ష్మణ్ వర్సిటీలో హార్టికల్చర్ డిప్లొమా

ములుగు(సిద్దిపేట)లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్సిటీ(ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ)- 'డిప్లొమా ఇన్ హార్టికల్చర్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రభుత్వ, ప్రైవేట్ అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్స్ ఇస్తారు. ఒక్కో కళాశాలలో 40 చొప్పున మొత్తం 200 సీట్లు ఉన్నాయి. వీటిలో 60 శాతం సీట్లను గ్రామీణ విద్యార్థులకు, 40 శాతం సీట్లను పట్టణ ప్రాంతాల విద్యార్థులకు కేటాయించారు. తెలంగాణ పాలిసెట్ 2024 ర్యాంక్/పదోతరగతి మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది. స్థానికులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు

- ఆదిలాబాద్ హార్టికల్చర్ పాలిటెక్నిక్
- రామగిరిఖిల్లా హార్టికల్చర్ పాలిటెక్నిక్
- కొల్లాపూర్ హార్టికల్చర్ పాలిటెక్నిక్

అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలలు

- గంట గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్- గడ్డిపల్లి, సూర్యాపేట్ జిల్లా
- విశ్వధరణి హార్టికల్చర్ పాలిటెక్నిక్-తొర్రూరు, మహబూబాబాద్ జిల్లా



అర్హత: అభ్యర్థులు కనీసం 35 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ పాలిసెట్ 2024లో అర్హత పొంది ఉండాలి. సీబీఎస్ఈ/ఐసీఎస్ఈ/ఎన్ఐఓఎస్/టీఓఎస్ఎస్ నుంచి సైన్స్ ఒక సబ్జెక్ట్‌గా పదోతరగతి పూర్తిచేసినవారు, ఇంటర్ ఫెయిల్ అయిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/హయ్యర్ డిగ్రీ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తుకు అనర్హులు. 2024 డిసెంబరు 31 నాటికి అభ్యర్థుల వయసు 15 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి.

- **ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.1100; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తుకు చివరి తేదీ:** జూలై 15
- **వెబ్‌సైట్:** www.skltshu.ac.in

దామోదరం సంజీవయ్య వర్సిటీలో ఎల్ఎల్‌బీ

విశాఖపట్నంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ(డీఎస్ఎన్ఎల్‌యూ)- ఎల్ఎల్‌బీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. దేశవ్యాప్తంగా వర్సిటీ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్(డీఈటీ) ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

సీట్ల వివరాలు: మొత్తం 138 సీట్లు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కేటగిరీ కింద 66 సీట్లు, ఆలిండియా కేటగిరీ కింద 54 సీట్లు, మిగిలినవి వేరే కేటగిరీలకు కేటాయించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి మూడేళ్ల వ్యవధి గల ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.2,500; బీసీ, ఓబీసీ అభ్యర్థులకు రూ.2,200; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1800
- **ఈ-మెయిల్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూలై 12
- **ఈ-మెయిల్:** admissions@dsnlu.ac.in
- **వెబ్‌సైట్:** https://dsnlu.ac.in



నా కెరీర్‌లో కల్కి లాంటి సినిమా చేయలేదు



అమితాబ్ బచ్చన్

'కల్కి 2898 ఏడీ' చిత్రంలో భాగమవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఇదో కొత్త ప్రపంచం, నా కెరీర్‌లో ఇప్పటిదాకా ఇలాంటి సినిమా చేయలేదు. 'కల్కి' చిత్రీకరణలో అనుభవాలను ఎప్పటికీ మర్చిపోలేను' అని అమితాబ్ బచ్చన్ అన్నారు.

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన చిత్రమిది. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ సహా పలువురు అగ్రనటులు కీలకపాత్రలు పోషించారు. దీపికా పదుకోనే, దిశాపటానీ కథానాయికలు. వైజయంతీ మూవీస్ బేనర్‌పై సి. అశ్వనీదత్ నిర్మించారు. ఈ నెల 27న ఈ చిత్రం విడుదలవుతోంది. బుధవారం ముంబైలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అమితాబ్ బచ్చన్ మాట్లాడుతూ 'ఓ వినూత్నమైన చిత్రానికి రూపకల్పన చేసిన నాగ్ అశ్విన్, అతని బృందానికి నా అభినందనలు. ఆయన ఈ కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. అయన ఇలాంటి కథని ఎలా ఆలోచించగలిగాడో అనిపించింది. ఈ చిత్రంలో విజువల్స్ అసాధారణంగా ఉంటాయి. తన ఆలోచనలను తెరపైన అద్భుతంగా ఆవిష్కరించగలిగాడు. ఈ ఫ్యూచరిస్టిక్ ప్రాజెక్ట్ ఓ మహా అద్భుతం' అని నాగ్ అశ్విన్‌ను ప్రశంసించారు.



తన పాదాలకు నమస్కరించబోతున్న అమితాబ్‌ను వారిస్తున్న అశ్వనీదత్

కమల్‌హాసన్ మాట్లాడుతూ 'నాగ్ అశ్విన్ కూడా మా గురువుగారు బాలచందర్‌లా సాదాసీదాగా కనిపిస్తాడు కానీ అసాధారణ ప్రజ్ఞావంతుడు. తన ఆలోచనలను సృజనాత్మకంగా తెరకెక్కించగల నేర్పు నాగ్ అశ్విన్‌లో అపారంగా ఉంది. ఇందులో ప్రతినాయక ఛాయలున్న పాత్ర నాది. మంచి వినోదం పంచుతుంది. నా ఫస్ట్‌లుక్‌లానే సినిమా కూడా మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది' అన్నారు.

ప్రభాస్ మాట్లాడుతూ 'దిగ్గజాలతో పనిచేసే అవకాశం కల్పించిన అశ్వనీదత్, నాగీకి ధన్యవాదాలు. దేశవ్యాప్తంగా పాపులారిటీ సాధించిన తొలి భారతీయ నటుడు అమితాబ్‌బచ్చన్. ఆయన నుంచి చాలా నేర్చుకున్నాను. నా చిన్నప్పుడు కమల్‌హాసన్ గారి సినిమాలు చూసి ఆయనలా నటించేవాణ్ని. దీపిక అంతర్జాతీయ స్థాయిలో రాణించారు. ఇంతమంది గొప్ప నటులతో కలసి నటించానంటే నమ్మలేకపోతున్నాను' అని చెప్పారు. దీపికా పదుకోనే మాట్లాడుతూ 'నాగీ క్రియేట్ చేసిన మ్యాజిక్ 'కల్కి' చిత్రం. ఆయనో జీనియస్. తనలో చాలా స్పష్టత ఉంది. సినిమాను అద్భుతంగా తీశారు. నటిగా నాకు గొప్ప అనుభవం మిగిల్చిన సినిమా ఇది' అన్నారు. అశ్వనీదత్ మాట్లాడుతూ 'అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపిక సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు ఆనందంగా ఉంది. 'కల్కి' గొప్ప విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను' అన్నారు.

కూల్ అవ్వండి మేడం గారు



విభిన్న భాషల్లో సినిమాలు చేస్తూ నటుడిగా జాతీయ స్థాయిలో చక్కని గుర్తింపు సొంతం చేసుకున్నారు దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామం' లాంటి చిత్రాలతో విజయాలను అందుకున్నారు. ఆయన తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్‌మెంట్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. 'లక్కీ భాస్కర్ చిత్రంలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపించనున్నారు. ఈ చిత్రం నుంచి 'కోపాలు చాలండి శ్రీమతి గారు...కొంచెం కూల్ అవ్వండి మేడం గారు' అంటూ సాగే గీతాన్ని యూనిట్ బుధవారం విడుదల చేసింది. జీవీ ప్రకాశ్ కుమార్ ప్రత్యేక శైలిలో స్వరపరిచిన ఈ గీతాన్ని విశాల్ మిశ్రా, శ్వేతా మోహన్‌లు ఆలపించారు. శ్రీమణి సాహిత్యం ఈ గీతానికి ప్రత్యేకాకర్షణగా నిలిచింది. దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నిమిష్ రవి, ఎడిటర్:నవీన్ నూలి

ఎస్‌కే 30 షురూ



ఇప్పటిదాకా లవ్‌స్టోరీలు, మాస్ యాక్షన్ ఎంటర్టైనర్లతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సందీప్ కిషన్ తన పంథా మార్చారు. తన కెరీర్‌లో చేయని సరికొత్త కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న 30వ చిత్రం (ఎస్‌కే 30)లో ఓ సరికొత్త పాత్రలో అలరించబోతున్నారు. ప్రేమ, భావోద్వేగాలు, కుటుంబ అనుబంధాలు చుట్టూ అల్లుకున్న కథ ఇది. బుధవారం ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. పలు బ్లాక్‌బస్టర్ ఎంటర్టైనర్‌లను అందించిన త్రినాథరావు నక్కిన 'ఎస్‌కే 30'కు దర్శకత్వం వహిస్తున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ కలయికలో రాజేశ్ దండా భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. రావు రమేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రసన్నకుమార్ బెజవాడ కథ, మాటలు అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. డీవోపీ: నిజార్ షఫీ. ఎడిటర్: చోటా కే ప్రసాద్. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

ఆధ్యాత్మిక అంశాలతో...



అశ్విన్‌బాబు, అర్బాజ్‌ఖాన్, దిగంగనా సూర్యవంశీ ప్రధాన తారాగణంగా రూపొందుతున్న చిత్రం 'శివం భజే'. బ్రహ్మాజీ, దేవి ప్రసాద్, కాశీ విశ్వనాథ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. అప్సర్ దర్శకత్వంలో మహేశ్వర్‌రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. బుధవారం 'శివంభజే' టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఆధ్యాత్మిక అంశాలకు యాక్షన్ హంగులను మేళవించి రూపొందించిన చిత్రమిదని టీజర్‌ను బట్టి తెలుస్తోంది. జూలైలో 'శివం భజే'ను విడుదల చేస్తామని నిర్మాత తెలిపారు. టైటిల్‌తోనే మా సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిందని దర్శకుడు చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం:వికాస్ బడిస, సినిమాటోగ్రఫీ: దాసరథి శివేంద్ర

'నింద' అందరికీ నచ్చుతుంది



'కాంద్రకోట మిస్టరీ' అని మా సినిమా పోస్టర్ వదిలినప్పుడు అందరూ ఇది ఘోస్ట్ సినిమా అనుకున్నారు. టీజర్ తర్వాత అందరికీ ఓ క్లారిటీ వచ్చింది. వరుణ్ సందేశ్‌కు ఇది తగిన క్యారెక్టర్. ఆయనకు ఇది కమ్ బ్యాక్ సినిమా అవుతుంది' అన్నారు రాజేశ్ జగన్నాథం. వరుణ్‌సందేశ్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'నింద' చిత్రం ఈ నెల 21న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఈ కథ మీద నాకు నమ్మకం ఉంది. నిర్మాతల కోసం ప్రయత్నించా. ఆ తర్వాత వేరే వాళ్లు ఎందుకని నేనే నిర్మాతగా మారా. నాకు క్రియేటివ్ ఫీల్డ్ అంటే ఇష్టం. దర్శకత్వ శాఖ నాకు నచ్చింది. సినిమా తీయడం ఇష్టం కూడా. అయితే తీసిన సినిమాను విడుదల చేయడం ఎంత కష్టమో ఇప్పుడు అర్థమవుతోంది' అని ఆయన చెప్పారు.

ఆర్కిటెక్ట్ నిత్య



'మనమే' చిత్రంతో మంచి హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు శర్వానంద్. ఇప్పుడు తన తదుపరి చిత్రం ('శర్వా 37-వర్కింగ్ టైటిల్) షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఈ చిత్రానికి 'సామజ వరగమన' సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్న రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. 'ఏజెంట్' చిత్రంలో తన గ్లామర్‌తో అలరించిన సాక్షి వైద్య శర్వాకు జోడీగా నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. బుధవారం సాక్షి పుట్టిన రోజు సందర్భంగా చిత్రబృందం ఆమె పాత్రను పరిచయం చేసింది. ఆర్కిటెక్ట్ నిత్య పాత్రలో సాక్షి కనిపించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా, జ్ఞానశేఖర్ వీఎస్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. అజయ్ సుంకర సహ నిర్మాత.

నా కెరీర్‌లో బెస్ట్ థ్రిల్లర్



నవీన్‌చంద్ర హీరోగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను హీరో నిఖిల్ ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో హీరో నవీన్‌చంద్ర మాట్లాడుతూ 'ఈ కథ వినగానే నచ్చేసింది. స్క్రిప్ట్ కోసం ఇంత ప్యాషన్‌గా పని చేసిన నిర్మాతలను నేను చూడలేదు. తప్పకుండా మంచి విజయం సాధిస్తారు. నా కెరీర్‌లో బెస్ట్ థ్రిల్లర్ అవుతుంది' అని చెప్పారు. నిర్మాతల్లో ఒకరైన రేయా హరి మాట్లాడుతూ 'తెలుగులో నాకు ఇది మొదటి సినిమా. ఇందులో భాగం కావడం ఆనందంగా ఉంది' అన్నారు. 'మాకు ఇది మూడో సినిమా. మొదటి రెండు చిత్రాలూ హిట్ అయ్యాయి. తెలుగు, తమిళ భాషల్లో విడివిడిగా తీశాం. ఇది ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. అందరికీ నచ్చుతుంది' అని మరో నిర్మాత అక్బర్ చెప్పారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోందనీ, త్వరలోనే థియేటర్లలో చిత్రాన్ని విడుదల చేస్తామనీ నిర్మాతలు చెప్పారు.

ఆకట్టుకునే సినిమా కథ



అభిరామ్, వెన్నెల, మనోహర్, పవన్, కృష్ణ, మంజుల హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఇట్లు.. మీ సినిమా' ఈ నెల 21న విడుదల కానుంది. నలుగురు యువకులు సినిమా మీదున్న ప్యాషన్‌తో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి ఎటువంటి సవాళ్లు ఎదుర్కొన్నారు.. అనే కథాంశంతో రూపుదిద్దుకున్న చిత్రమిది. లవ్, రొమాన్స్, కామెడీ, సెంటిమెంట్ అంశాలతో రూపుదిద్దుకున్న ఈ చిత్రానికి హరీశ్ చావా దర్శకుడు. నోరి నాగప్రసాద్ నిర్మాత. ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసిన సందర్భంగా ప్రసాద్ ప్రీవ్యూ థియేటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దర్శకుడు హరీశ్ చావా మాట్లాడుతూ 'సినిమా కథ కోసం అన్వేషిస్తున్నప్పుడు ఏ కథో ఎందుకు.. సినిమా ఇండస్ట్రీలో పడే ఇబ్బందుల గురించి సినిమా తీద్దాం అన్నారు మా నిర్మాత. పరిశ్రమలోకి అడుగుపెట్టే వారికి అవగాహన కల్పించే విధంగా మా సినిమా ఉంటుంది. ప్రేక్షకులందరికీ తప్పకుండా నచ్చుతుంది' అని చెప్పారు. 'పరిశ్రమలోకి వచ్చే కొత్త వాళ్లు పడే ఇబ్బందుల్ని ఆసక్తికరంగా, ప్రేక్షకులకు నచ్చే రీతిలో చూపించాం. ఈ నెల 21న విడుదల చేస్తున్నాం. చిన్న సినిమా కనుక దయచేసి అందరూ థియేటర్లకు వెళ్లి చూడండి' అని కోరారు నిర్మాత నాగప్రసాద్. ఈ కార్యక్రమంలో హీరో అభిరామ్, హీరోయిన్ వెన్నెల, తెలుగు నిర్మాతలమండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ తదితరులు పాల్గొన్నారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/cyup3CB లో చదవండి.

అప్పులఊబిలో ఎంపీడీవో కార్యాలయం

- ఎన్నికలకు ముందు వైసీపీ నేతలు ఇష్టానుసారంగా గ్రామాలలో మట్టి రోడ్ల నిర్మాణం
- నిధులు లేకున్నా మండల పరిషత్ ద్వారా రూ.1.22 కోట్లతో పనులు
- మరో రూ.72లక్షలకు వర్కు అర్డర్లు
- నాసిరకంగా చేపట్టిన రహదారులు
- ఖజానా ఖాళీ అయిందని తెలిసి ప్రజల విస్మయం




వల్లాపల్లిలో రోలర్ తిప్పకుండానే నాసిరకంగా వేసిన మట్టి రోడ్డు

బల్లికురవ, జూన్ 19 : వైసీపీ నేతల హడావుడితో మండల అభివృద్ధికి సంబంధించిన ప్రజా పరిషత్ కార్యాలయం అప్పులఊబిలోకి కురుకుపోయింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీకి చెందిన గ్రామ నేతలు కొందరు మండల పరిషత్‌లో నిధులు లేకున్నా ఇష్టానుసారంగా మట్టి రోడ్లు వేశారు. దీంతో సుమారు రూ.1.22 కోట్ల నిధులతో చేపట్టిన పనులకు మండల పరిషత్ బిల్లులు చెల్లించాల్సి ఉంది. నిధులు లేకుండానే పనులు చేపట్టడం ఏమిటని పలువురు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నేతలు చేసిన హడావుడికి ఇప్పుడు చిల్లి గవ్వ కూడా లేదని ఇలా అయితే అభివృద్ధి పనులు ఎలా చేపడతారని ప్రజలు అంటున్నారు. ఇంకా చేయాల్సిన పనులకు సంబంధించి కూడా సుమారు రూ.72 లక్షలకు వర్కు అర్డర్లు తయారు చేసి ఇచ్చారని అసలు నిధులు లేకుండా వర్కు అర్డర్లు ఎలా ఇచ్చారని వైసీపీ మద్దతు దారులకు ఎన్నికల కోసమే ఇచ్చారనే ఆరోపణలున్నాయి.

బల్లికురవ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ద్వారా గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు, ఎంపీడీవో కార్యాల మెయింటెనెన్స్‌కు, తాగునీటి అవసరాలకు ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను వినియెగించాల్సి ఉంది. ఏడాదికి సుమారు రూ.2కోట్ల మేర నిధులు సీనరేజ్ ద్వారా ప్రభుత్వం నుంచి కార్యాలయానికి వస్తుంటాయి. గతంలో నిధులతో కళకళలాడిన కార్యాలయం నేడు చిల్లి గవ్వ లేకుండా బోసిపోయింది. దీనికి కారణం వైసీపీ పాలనలో పార్టీ నేతలు, అధికారులు నిధులకు సరిపడా పనులకు అనుమతులు ఇవ్వాల్సి ఉండగా ఎన్నికలలో వైసీపీకి మద్దతు ఇచ్చే నేతలకు ఇష్టానుసారంగా నిబంధనలను తుంగలోకి తొక్కి కోట్ల నిధులన మట్టి రోడ్ల అభివృద్ధికి పెట్టారు. సుమారు రూ.కోట్ల మేర నిధులు డ్రా చేసుకోగా, ఇంకా మట్టి రోడ్లు వేసిన వైసీపీ నేతలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ద్వారా రూ.1.22 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. వీటికి తోడు ఇంకా రూ.72లక్షల పనులకు వర్కు అర్డర్లు కూడా ఇచ్చి ఉన్నారు. అధికారులు కూడా వైసీపీ నేతలతో కుమ్మక్కై నిధులు లేకున్నా పనులు చేయించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. రూ.3కోట్ల మేర నిధులు ఉన్న మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స గం నిధులు డ్రా చేశారని ఇంకా సీనరేజ్ నిధులు వచ్చి ఉంటే వెంటనే మిగిలిపోయిన వాటిని కూడా డ్రా చేసి ఉండేవారని గ్రామాలలో కొందరు వైసీపీ నేతలు గత మూడు మాసాల కిందట వైసీపీ ఇన్‌చార్జిగా ఉన్న హనిమిరెడ్డిపై ఒత్తిడి తెచ్చి మరి మట్టిరోడ్లు వేసేలా నిధులు పెట్టించుకోన్నారని కొన్ని గ్రామాలలో ప్రతిపాదనలు ఎక్కువ చూసి తక్కువ నిధులతో పనులు చేపట్టి పెద్ద మెత్తంలో ఎంపీడీవో కార్యాలయ నిధులు డ్రా చేసుకున్నారని వెంటనే క్వాలిటీ కంట్రోల్ అధికారులతో విచారణ జరిపితే ఎన్నికలకు ముందు వేసిన నాసిర రోడ్ల సంగతి తేలుతుందని టీడీపీ నేతలు అంటున్నారు. వైసీపీ నేతలు కావాలనే కార్యాలయంలో నిధులు లేకుండా చేయాలనే ఇలా మట్టి రోడ్లకు పెద్ద ఎత్తున నిధులు మంజురు చేయించుకున్నారని ఇందుకు బాధ్యత వహించిన అధికారులపై కూడా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిధులు లేక ఇప్పుడు చిన్న చిన్న అభివృద్ధి పనులకు కూడా నిధులు చెల్లించే పరిస్థితి లేదని వైసీపీ నేతల ఘనకార్యం వలనే ఈ పరిస్థితి వచ్చిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు వెంటనే గత నాలుగు నెలల వ్యవధిలో చేపట్టిన మట్టి రోడ్ల పనులు, వినియెగించిన నిధుల వివరాలపై విచారణ చేపట్టాలని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కోరుతున్నారు.

సీఎం బాబుతో ఏలూరి భేటీ

- హ్యాట్రిక్ విజేతకు ప్రశంసల జల్లు
- నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా నిలపాలని సూచన


ఏలూరిని అభినందిస్తున్న చంద్రబాబు

పర్చూరు, జూన్ 19 : ముఖ్యమంత్రి, చంద్రబాబుతో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని సీఎం చాంబర్‌లో ఎమ్మెల్యే ఏలూరి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించడంతో ఏలూరిపై చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షునిగా పార్టీకి విశేష కృషి చేసి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి 7శాసన సభ స్థానాలతోపాటు, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకొని విజయ కేతనం ఎగువ వేయడం పట్ల సీఎం ప్రత్యేకంగా అభినందించారు. టీడీపీకి బాపట్ల జిల్లాను కంచుకోటగా మార్చారని కితాబిచ్చారు. పర్చూరు నియోజకవర్గాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలపాలని ఎమ్మెల్యే ఏలూరికి ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే ఏలూరితోపాటు పలువురు మంత్రులు సీఎంను కలిశారు.

అద్దంకి - బొద్దికూరపాడుకు ఆర్టీసీ బస్సు


బొద్దికూరపాడుకు వచ్చిన బస్సు

అద్దంకి, జూన్ 19 : అద్దంకి నుండి బొద్దికూరపాడుకు బుధవారం నుంచి కొత్తగా ఆర్టీసీ బస్‌ను ఏర్పాటు చేశారు. నాలుగు దశాబ్దాల కిందట నుంచి అద్దంకి నుంచి బొద్దికూరపాడుకు ఆర్టీసీ బస్‌లు నడపగా జగన్‌రెడ్డి వచ్చాక నాలుగేళ్లుగా రద్దు చేశారు. తాళ్లూరు మండలంలోని పలు గ్రామాల నుంచి అద్దంకికి నేరుగా బస్ సర్వీస్ లేకుండా పో యింది. సమస్యను ప్రజలు ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బుధవారం నుంచి పునరుద్ధరించారు. అద్దంకిలో ఉదయం 5-30 గంటలకు బయలుదేరి ముండ్లమూరు, తాళ్ళూరు, తూర్పుగంగవరం మీదుగా 7-30 గంటలకు బొద్దికూరపాడు కు చేరుకొని తిరుగు ప్రయాణం లో అదే రూట్ లో ఉదయం 9-30 గంటలకు అద్దంకి చేరుకుంటుంది. సాయం త్రం 5-30 గంటలకు మరలా అద్దంకి లో బయలుదేరి బొద్దికూరపాడు వెళ్లి మరలా రా త్రి కి అద్దంకి చేరుతుంది. బస్ ఏర్పాటు పట్ల ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ప్రస్తుతం నడుపుతున్న ముండ్లమూరు మీదు గా కాకుండా మోదేపల్లి మీదుగా బస్ సర్వీసు నడిపితే మరింత ప్రయోజనంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు అభి ప్రాయపడుతున్నారు.

కూటమి నాయకుల సంబరాలు


కేకు కట్ చేస్తున్న శ్రేణులు

చినగంజాం, జూన్ 19 : మండలంలోని సోపిరాల రైల్వే గేటు సెంటర్‌లో టీడీపీ కూటమి నాయకులు బుధవారం రాత్రి సంబరాలు నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీడీపీ కూటమి నాయకులు కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు టీ.జయరావు, చెరుకూరి రాఘవయ్య, సందు శ్రీనివాసరావు, కట్టెబోయిన సుబ్బారావ, శ్రీనివాసరావు(జనసేన), ఉలిచి ఏసుబాబు, సందు శ్రీరామ్, కుర్రి వాసుదేవరావు, పల్లపోలు లక్ష్మీనారాయణ, ధర్యవరపు ఏసునారాయణ, నరహరి గోపీనాథ్, శిఖరం సూరిబాబు, గంటా వెంకటనారాయణ, మెట్టు వెంకటసుబ్బారావు, షేక్ బాజీ, పర్వత రెడ్డి, పద్మనాభ్య, వెంకటేశ్వరావు, పీ.బ్రహ్మయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గెలిస్తే తన గొప్ప.. ఓడితే ఈవీఎంల తప్పా..?

- జగన్‌రెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలి
- మంత్రి గొట్టిపాటి


హనుమంతరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి

సంతమాగులూరు, జూన్ 19 : గెలిస్తే తన గొప్ప.. ఓడితే ఈవీఎంల తప్పా..? దీనిపై జగన్‌రెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. వరుసగా 5సార్లు విజయం సాధించి మంత్రి పదవి చేపట్టాక మొదటిసారిగా సంతమాగులూరు మండల కేంద్రానికి వచ్చిన రవికుమార్‌కు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అడ్డరోడ్డులోని స్వర్గీయ శ్రీ గొట్టిపాటి హనుమంతరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పుట్టవారిపాలెంలోని మంత్రి అతిథి గృహంలో తెలుగుదేశంపార్టీ నేతలు కార్యకర్తలతో సమావేశమైన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్. ఈ సందర్భం గా నిరుద్యోగ యువత కోసం నాడు చెప్పిన ప్రకారం మొదటి సంతకం మెగా డీఎస్సీపై చేశారని, పెన్షన్ల పెంపు అమలు, రాష్ట్రానికి జీవనాడి అయినటువంటి పోలవరం, రాజధాని నిర్మాణం, అభివృద్ధి విషయంలో ఒక ప్రణాళికతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వె ళ్తారని, అద్దంకి నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమని అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా కూ టమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహించాలన్న జగన్‌రెడ్డిపై గొట్టిపాటి తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల షాక్ నుంచి జగన్‌రెడ్డి అండ్ కో కోలుకోలేదన్నారు. 2019 ఎన్నికల్లో జగన్ గెలిచినప్పుడు ఈవీఎంల గురించి తనేమి మాట్లాడాడో ఓసారి గుర్తు చేసుకోవాలని, పరనింద, ఆత్మస్తుతి మాని ఆత్మవిమర్శ చేసుకోవాలని గొట్టిపాటి హితవు పలికారు.


మంత్రికి శుభాకాంక్షలు చెప్తున్న పీడీసీసీబీ మాజీ చైర్మన్

గొట్టిపాటికి శుభాకాంక్షలు

అద్దంకి : మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను బుధవారం పీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ మేదరమెట్ల శంకరారెడ్డి సంతమాగులూరు గెస్ట్‌హౌస్ వద్ద కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ సందిరెడ్డి రమేష్, 19వ వార్డు కౌన్సిలర్ వేజెండ్ల నాగరాజు, ఇక్కుర్తి కొండలు తదితరులు ఉన్నారు.

పదేళ్ల సమస్యను పరిష్కరిస్తాం.. సాగునీరందిస్తాం

ఎమ్మెల్యే కొండయ్య


నీటిపారుదలశాఖ అధికారులు, రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూన్ 19 : రైతులు అధైర్యపడొద్దని, సమస్యల పరిషారమే ప్రథమ కర్తవ్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. మండల పరిధిలోని బోయినవారిపాలెం శివారులో కొమ్మమూరు కాలువ నుంచి సాగునీరు ప్రవహించే స్టువర్టుపురం చానల్‌ను ఎమ్మెల్యే కొండయ్య, నీటిపారుదల, మురుగునీటిపారుదల, వ్యవసాయశాఖల అధికారులతో కలసి బుధవారం పరిశీలించారు. 27 గ్రామాలలో సాగునీటి పారుదల సమస్య ప్రధానంగా ఉందన్నారు. 10 సంవత్సరాల నుంచి రైతులు సాగునీటికి ఇబ్బంది పడుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లోను పరిష్కరించి రైతులు వారి పంటలకు ఖరీఫ్, రబీలలో సాగునీరు అందించేందుకు పూర్తి స్థాయిలో చర్యలుచేపడతామని ఎమ్మెల్యే కొండయ్య రైతులకు భరోసా కల్పించారు. రైతులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను కొండయ్య దృష్టికి తెచ్చారు. తమ బాధను కళ్లకు కట్టినట్లు వివరించారు. దీంతో కొండయ్య ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులతో సమస్యపై అక్కడే సమీక్షించారు. ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఎస్టిమేషన్స్ వెంటనే వేయాలని చెప్పారు. ఖరీఫ్ పంటలసాగు మొదలయ్యే నాటికి ప్రాథమిక పనులు పూర్తిచేసి రైతులకు సాఫీగా సాగునీటిని విడుదల చేయాలని చెప్పారు.

పూజలు చేసి.. గెలిపించుకున్నాం

అయ్యా మీ గెలుపు కోసం పూజలు చేశాం. గెలిపించుకున్నాం. గ్రామాన్ని అభివృద్ధి చేయండని బోయినవారిపాలెం గ్రామస్థులు పెద్దసంఖ్యలో ఎమ్మెల్యే కొండయ్యను కలసి ఒక వైపు శుభాకాంక్షలు తెలుపుతూ, మరోవైపు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. గ్రామ మొదట్లో రోడ్డు పై నిలుస్తున్న వర్షపునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ డీఈ శేషయ్యతో ఫోన్‌లో మాట్లాడారు. ఆ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు.

ప్రమాణ స్వీకారం అనంతరం అందరినీ కలుస్తా..

సుమారు 27 గ్రామాలకు చెందిన రైతుల సమస్యను పరిష్కరించేందుకు, పరిశీలన నిమిత్తం స్టువర్టుపురం చానల్‌కు వెళ్లిన ఎమ్మెల్యే కొండయ్యను కలిసేందుకు పలు గ్రామాల రైతులు వచ్చారు. ఆ క్రమంలో తమ గ్రామానికి రావాలని ఎవరికి వారు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం అనంతరం బోయినవారిపాలెం నుంచి గడియార స్తంభం వరకు, దేవినూతల నుంచి గడియార స్తంభం వరకు, పందిళ్లపల్లి నుంచి గడియార స్తంభం వరకు ఒక్కో రూటులో ఒక్కో రోజు పూర్తి స్థాయిలో అన్ని గ్రామాలను సందర్శించి అందరినీ కలుస్తానని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో నీటిపారుదలశాఖ జేఈ పవన్, డ్రైనేజీ డీఈ సుబ్బారావు, ఏడీఏ ఎఫ్రాయమ్, ఏఓలు సుమతి, కాశీ విశ్వనాథ్, వీఏఏలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమ్మవారి ఆదాయం లెక్కింపు

స్వర్ణ(పర్చూరు), జూన్ 19 : కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలోని స్వ ర్ణమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా అమ్మవారికి భక్తులు రూ.2,51,680 నగదును కానుకలు, హుండీ ద్వారా సమర్పించుకున్నట్లు ఆలయ కార్యదర్శి చెన్నారెడ్డి వేణుగోపాలరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. కానుకల లెక్కింపు కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.వేణుగోపాలరావు, పి.శ్రీనివాసరావు, వై.సంజీవి, జేఏ పర్యవేక్షించారు.



జగ్గయ్యపేట నుంచి తిరుమలకు పాదయాత్ర

అద్దంకి చేరిన నేతకు బీజేపీ శ్రేణుల స్వాగతం


రాఘవేంద్రకు స్వాగతం పలుకుతున్న బీజేపీ నేతలు

అద్దంకి, జూన్19: ఎన్డీయే అధికారంలోకి రావటంతో జగ్గయ్యపేట కు చెందిన పట్టణ బీజేపీ అధ్యక్షుడు గోలి రాఘవేం ద్ర తిరుమల పాదయా త్ర గా వెళ్తూ బుధవారం అద్దంకి చేరారు. గోలి రాఘవేం ద్ర జగ్గయ్యపేట నుండి తిరుమల కు పాదయా త్ర గా వెళ్తూ బుధవారం అద్దంకి పట్టణం కు చేరటం తో అద్దంకి పట్టణం కు చెందిన బీజేపీ నేతలు తమ్మన శ్రీనివాసరావు, మంగమూరి సురేష్, సంజీవరావు, రూపాంజలి స్వాగతం పలికి సన్మానించారు.

పలువురికి నాన్‌బెయిలబుల్ వారెంట్

మార్టూరు, జూన్ 19 : పర్చూరు నియోజకవర్గ నాయకుడు గొట్టిపాటి భరత్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు, ఒక మహిళకు నాన్ బెయిలబుల్ వా రెంట్‌ను జారీ చేయమని బుధవారం అద్దంకి అడిషనల్ జూనియర్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఉత్తర్వులు జారీ చేశారు. 2016లో మార్టూరు పోలీస్ స్టేషన్ వద్ద తన పార్టీకి చెందిన వ్యక్తులకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని కోరుతూ భరత్ తన అనుచరులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. దీంతో విజయవాడ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సును కూడా నిలిపివేశారు. బస్సు కండక్టరు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో విచారణకు హాజరుకావడం లేదని భరత్‌కు నాన్ బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసినట్లు తెలిసింది.


అమ్మకానికి సిద్ధం చేస్తున్న వైట్‌బర్లీ పొగాకు

జోరుగా వైట్ బర్లీ పొగాకు విక్రయాలు

పర్చూరు, జూన్ 19 : వైట్ బర్లీ పొగాకు విక్రయాలు మండలంలో జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఖరీఫ్ సాగుకు సమయం ఆసన్నం కావడం, తిరిగి ఈఏడాది సాగుచేసుకునేందుకు పెట్టుబడుల నేపథ్యంలో రైతులు తమ వద్ద నిల్వ చేసుకున్న వైట్ బర్లీని విక్రయాలు నిర్వహిస్తున్నారు. పంట చేతికి అందివస్తున్న తరుణంలో నానాశిరకం పొగాకు క్వింటా రూ.14వేల పైచిలుకు ధరతో విక్రయాలు నిర్వహించుకున్నారు. నాణ్యమైన మేలుకరం పొగాకుకు మంచి గిట్టుబాటు ధర ఉంటుందన్న ఆశతో అధికశాతం రైతులు పొగాకు ఉత్పత్తులను నిల్వ చేసుకున్నారు. నెలలు తరబడి నాణ్యమైన ధర కోసం ఎదురు చూసిన రైతులకు చివరకు నిరాశే ఎదురైంది. నాణ్యమైన పొగాకు క్వింటా రూ.14,500 మించి లేకపోవడంతో గత్యంతరం లేక దక్కిందే ధర అన్నట్టు విక్రయాలు నిర్వహించుకుంటున్నారు. పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో గత ఏడాది దాదాపు అధిక భాగం రైతులు వైట్‌బర్లీ పొగాకును సాగుచేసుకున్నారు.

నేడు బస్సు షెల్టర్ ప్రారంభం

కార్యక్రమానికి హాజరు కానున్న ఎమ్మెల్యే ఏలూరి


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బస్సు షెల్టర్

ఇనగల్లు(పర్చూరు), జూన్ 19 : పర్చూరు మండలం ఇనగల్లు గ్రామంలో కీర్తి శేషులు పోపూరి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారులు తెలుగుదేశం పార్టీ నాయకులు పోపూరి శ్రీనివాసరావు, రమేష్‌బాబు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్‌ను గురువారం ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరు కానున్నట్లు కుమారులు తెలిపారు. ప్రయాణికులు సౌకర్యార్థం బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు పోపూరి తెలిపారు.

టీడీపీ కార్యకర్తపై వైసీపీ కార్యకర్త దాడి


చికిత్స చేస్తున్న వైద్యులు

బల్లికురవ, జూన్ 19 : వైసీపీ పాలనలో అవినీతి పనులపై ప్రశ్నించిన టీ డీపీ కార్యకర్త అయిన కొప్పెరపాడుకు చెందిన బుర్రి ప్రసన్నపై అదే గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కుంచాల రాంబాబు సోమవారం దాడి చేయడం తో తీవ్రగాయాలయ్యాయి. ప్రసన్నను వారి బంధువులు ఒంగోలు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అందిన సమాచారం మేరకు.. మండలంలోని కొప్పెరపాడుకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన బుర్రి ప్రసన్న గ్రామ సెంటర్‌లో ఉండగా వైసీపీ కార్యకర్త కుంచాల రాంబాబు అక్కడకు రాగా, గతంలో చేసినట్లు ఇప్పుడు అవినీతి పనులకు పాల్పడితే తమ ప్రభుత్వం చూస్తు ఊరుకోదని ప్రసన్న అనగా, ఇద్దరి మధ్యా వాదన పెద్దది కావడంతో వైసీపీ కార్యకర్త అయిన రాంబాబు ఒక్కసారిగా పక్కనే ఉన్న ఇటుక రాయితో దాడి చేశాడు. తలకు, గడ్డంకు తీవ్ర గాయాలైన ప్రసన్నను ఒంగోలు తరలించగా అయనకు 40కుట్లు వరకు వేసి వైద్యం అందిస్తున్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

అద్దంకి, జూన్ 19 : కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం అద్దంకిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో అద్దంకి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అడుసుమల్లి కిషోర్‌బాబు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి కోరే సురేంద్రనాథ్, కాంగ్రెస్‌పార్టీ నేతలు సుబ్రహ్మణ్యం, పీవీ సురేష్‌బాబు, శ్రీనివాసయాదవ్, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయిస్ గోడౌన్‌లో తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి

అద్దంకి, జూన్ 19 : అద్దంకి పట్టణంలోని మార్కెట్ యార్డులో సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను బుధవారం చీరాల ఆర్‌డీవో సూర్యనారాయణరెడ్డి తనిఖీ చేశారు. నిల్వ ఉన్న సరుకులను పరిశీలించారు. తూకాలను చూశారు. ఆయన వెంట తహసీల్దార్ మహబూబ్ సుభాని, సివిల్ సప్లయిస్ డీటీ సత్యనారాయణ, ఆర్ఐ శంకర్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ భవనం పరిశీలన


భవనాన్ని పరిశీలించిన పీఆర్ డీఈ

ఇంకొల్లు, జూన్ 19 : శిథిలావస్థలో ఉన్న ఇంకొల్లు కార్యాలయ భవనాన్ని బుధవారం పంచాయతీ రాజ్ డీఈ విభూషణం పరిశీలించారు. భవనంలోపల పెచ్చులు ఊడుతున్న ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. భవనం శిథిలావస్థకు చేరిందన్నారు. బాపట్ల జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి అనుమతులు పొందాలని, ఫొటోలతో సహా పంపాలని గ్రామపంచాయతీ కార్యదర్శి కోటి నాగయ్యను ఆదేశించారు.

విద్యార్థులు పథకాలను వినియోగించుకోవాలి



కిట్లను అందజేస్తున్న హెచ్‌ఎం

ఇంకొల్లు, జూన్ 19 : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సంక్షేమ పథకాలను వినియోగించుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడపర్తి పేరిరెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్‌ను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.